CHAITHANYA RATHAM SUNDAY 16 APRIL 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి శాఖ నివేదిక ప్రకారం ఏడాదిలో 0.83 శాతం పనులు మాత్రమే జరగాయి. దీనిపై సీఎం జగన్ సమాధానం చెప్పగలరా? కూల్చేవారికి కట్టడం ఎలా తెలుస్తుంది? విధ్వంసకారులకు విధానం ఏముంటుంది? ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని ప్రజలు సరిపెట్టుకోవాలా?

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# 'ఫేక్' ప్రచారాలు అన్నీ రివర్స్



వైసీపీని అష్టదిగ్బంధనం చేసిన చంద్రబాబు, లోకేష్

టిడిపి సవాళ్లకు జవాబు చెప్పలేక సతమతం

సాక్షి పత్రికపై రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఫిర్యాదులు

కేసులు నమోదు చేయకుంటే న్యాయపోరాటానికి సిద్ధమంటున్న నాయకులు



తెలుగుదేశంపార్టీ ధాటికి అధికార పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు లక్ష్యంగా అధికార పార్టీ చేస్తున్న ఫేక్ ప్రచారాలు బెడిసి కొడుతున్నాయి. వాటిని సమర్థించుకునే మార్గం లేక వైసీపీ ఆత్మరక్షణలో పడింది. దీంతో అధికారపార్టీ ప్రజాక్షేత్రంలో నవ్వుల పాలవుతోంది. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జరుపుతున్న పర్యటనలకు ప్రజల నుంచి అద్భుత స్పందన లభిస్తుండటంతో అధికార పార్టీ నాయకులకు కంటిమీద కునుకు కరవైంది. ఆదే సమయంలో గత రెండున్నర మాసాలుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్ర వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. యువగళం యాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ సర్వశక్తులూ ఒడ్డుతున్నప్పటికి అది ప్రభంజనం లా సాగుతుంది. వంద రోజులైనా కాక ముందే యువగళం జన సునామీగా మారింది. ముందుముందు అదెంత ప్రభంజనం సృష్టిస్తుందో అంచనాలకు అందకుండా వుంది. ఒకవైపు చంద్రబాబు,

IIలో

# వివేకాది జగనాసుర రక్తచరిత్ర

నారా లోకేష్

కోడికత్తి, బాబాయ్ గొడ్డలి పోటు రెండూ డ్రామాలే

వివేకా హత్యపై 6 డ్రామాలు ఆడిన డ్రామా మోహన్

జగన్మోహన్ రెడ్డి నటనకు ఆస్కార్ ఇవ్వాల్సిందే

పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి ఓ మహానటి

దళితుల భూమి దోపిడీపై నా సవాల్ స్వీకరించాలి



వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడే డ్రామాలు ఆస్కార్ స్థాయిలో ఉన్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో 71వ రోజు పాదయాత్ర ఘనంగా జరిగింది. లోకేష్ కు పత్తికొండ ప్రజలు నీరాజనాలు పలికారు. భోజన విరామం అనంతరం రాంపల్లి బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు ప్రజలకు తనపై సానుభూతి రావాలనే డ్రామా మోహన్ కోడికత్తి డ్రామాను రక్తికట్టించాడు. ఎన్.ఐ.ఏ కోడికత్తి దాడి ఓ డ్రామా అని తేల్చేసింది. అదేవిధంగా ఎన్నికలు సమీపించే సమయంలో సొంత బాబాయ్ వివేకానందరెడ్డిని గొడ్డలితో అత్యంత దారుణంగా హత్యకు గురైన కేసులో సీబీఐ వేళ్లు జగన్మోహన్ రెడ్డి వైపు చూపిస్తున్నాయి. కానీ వివేకా హత్యపై కూడా డ్రామా మోహన్ 6రకాల డ్రామాలు ఆడాడు. మొదటగా గుండెపోటు, ఆ తర్వాత, నారాసుర రక్తచరిత్ర, కూతురు,అల్లుడే చంపారు.

II,IIIలో



చూసావా? మన పేరుతో ఎంత డ్రామానో!

# టిడిపిలోకి వలసలు ప్రారంభం



- క్యూ కడుతున్న కన్నా అనుచరులు
- చంద్రబాబు అనుమతి కోసం ఎదురుచూస్తున్న కీలక నేతలు
- రాజకీయ అవసరాల కంటే కేడర్ మనోభావాలకే ప్రాధాన్యతనిస్తున్న చంద్రబాబు
- నేడు వినుకొండలో టిడిపిలో చేరనున్న వైసీపీ కౌన్సిలర్, అనుచరవర్గం

తెలుగుదేశం పార్టీలోకి వలసలు ప్రారంభం అయ్యాయి. వైసీపీ అగ్రనేతల ఆధిపత్య ధోరణి సహించలేక అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు తెలుగుదేశం

IIIలో



వక్రీకరించి ప్రచారం చేశారు

V



చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత నానీలకు లేదు

10

ప్రత్యేకం

చైతన్యరథం

# పత్తికొండలో పోటెత్తిన ప్రజానీకం

## యువనేతకు నియోజకవర్గంలోకి ఘనస్వాగతం - అడుగడుగునా బ్రహ్మారథం పట్టిన మహిళలు









టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 71రోజు డోన్ నియోజకవర్గం పాలిమేరమెట్ట విడిది కేంద్రం నుండి పాదయాత్ర ప్రారంభమైంది. ఎస్.రంగాపురం వద్ద లోకేష్ వద్దకు మహిళలు వచ్చి తాము ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పుకున్నారు. సర్పంచ్ లు, డీసీ కొండ గ్రామస్తులు, కలచెట్ల గ్రామస్తులు తమ సమస్యలపై యువనేతకు వినతిపత్రాలు అందించారు. వాటిపై లోకేష్ స్పందించి తమ సమస్యలను అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తానని హామీ ఇస్తూ ముందుకు కదిలారు. శభాష్ పురం వద్ద పత్తికొండ నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించింది. నియోజకవర్గం ప్రారంభంలో పత్తికొండ టీడీపీ నాయకులు, కార్యకర్తలు యువనేతకు ఘనస్వాగతం పలికారు. మహిళలు పాదయాత్రకు పోటెత్తి తమ సంఘీభావం తెలిపారు. వృద్దులు, యువకులు, రైతులు పాదయాత్రకు తమ సంఘీభావం తెలిపారు. పెద్దకొండ వద్ద భోజనవిరామం అనంతరం పాదయాత్ర పునఃప్రారంభమైంది. గుడిసెగుప్పరాళ్ల మీదుగా పాదయాత్ర రాంపల్లి సబ్ స్టేషన్ సమీపంలోని బహిరంగ సభకు చేరుకుంది. సభకు వేలాది మంది ప్రజలు పోటెత్తారు. సభ అనంతరం రాంపల్లి శివార్లలోని విడిది కేంద్రానికి పాదయాత్ర చేరుకుంది.

లిపాదయాత్రలో లోకేష్ దృష్టికి వచ్చిన సమస్యలు:లి

లితలారి యంకమ్మ,శభాష్ పురం:లి నా వయసు 68 ఏళు . 25 ఏళ్ల క్రితం నా భర్త చనిపోయారు. అప్పటి నుండి నాకు పెన్షన్ వస్తోంది. కానీ మొన్నటి జనవరి నెల నుండి పెన్షన్ ఆపేశారు. నా పేరుపై 4 ఎకరాల పొలం మాత్రమే ఉంది. అందులో ఒక ఎకరా కూడా నా మనవరాలు పెళ్లికి కట్నంగా ఇవ్వగా మూడెకరాలు మాత్రమే ఉంది. పెన్షన్ ఎందుకు తీసేశారని అడిగితే సమాధానం చెప్పడం లేదు.

లితలారి రంగమ్మ, శభాష్ పురం:లి నా వయసు 66 ఏళ్లు. 15 ఏళ్ల క్రితం నా భర్త చనిపోయారు. నా కన్ను కూడా ఒకటి కనబడదు. జనవరి నుండి పెన్షన్ రావడం లేదు. కుటుంబమంతా ఒకే రేషన్ కార్డుపై ఉన్నాం. కానీ నా పేరును సెంటు భూమి కూడా లేదు. తలపోటుతో ఇబ్బంది పడుతున్న నాకు నెలకు మందుల ఖర్చుకే రూ.2 వేలు అవుతుంది.



















# వివేకాది జగనాసుర రక్తచరిత్ర



(మొదటిపేజీ తరువాయి)

ఆస్తి తగాదాలు, రెండో పెళ్లి, చివరగా సునీల్ యాదవ్ తల్లిని వేధించడం వల్లే అని ప్రజల్ని మోసం చేస్తున్నాడు. చివరకు వివేకాది జగనాసుర రక్తచరిత్రేనని తేలిపోయింది. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఓ మహానటి. తన కుటుంబ సభ్యులు నియోజకవర్గాన్ని మాఫియాలా దోచుకుతింటున్నారు. దళితుల భూములను లాక్కుని, బాధితులపై హత్యాయత్నం కేసులు పెట్టించి వేధిస్తోంది. శ్రీదేవి దోపిడీకి హద్దులు లేకుండా పోతున్నాయి.అని లోకేష్ ఆరోపించారు. పత్తికొండ అభివృద్ధి చెందాలంటే మరోసారి పత్తికొండలో పసుపుజెండా ఎగరాల్సిందేనన్నారు. అశోకుడు పరిపాలించిన ప్రాంతం పత్తికొండ. వజ్రాల్లాంటి ప్రజలు పత్తికొండలో ఉన్నారు. నవ్యంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన కేఈ. కృష్ణమూర్తి ఇక్కడ నుండే ఎమ్మెల్యే గా గెలిచారు. పెరవలి రంగనాథ స్వామి ఆలయం, పత్తికొండ సాయిబాబా ఆలయం ఉన్న పుణ్య భూమి ఇది. ఎంతో ఘన చరిత్ర ఉన్న పత్తికొండ లో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం అని లోకేష్ పేర్కొన్నారు.

యువగళం.. మనగళం.. ప్రజాబలం.

యువగళం పాదయాత్రతో తాడేపల్లి ప్యాలస్ షేక్ అయ్యింది. సింహం సింగిల్ వస్తుంది అన్న వాడు నన్ను అడ్డుకోవడానికి వెయ్యి మంది పోలీసుల్ని పంపాడు అని లోకేష్ విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చావు దెబ్బ తగిలే సరికి జగన్ కి భయం పట్టుకుంది. బిడ్డ ఎంత భయపడ్డాడో తెలుసా? ఫేక్ వీడియోలు రిలీజ్ చేసుకునే దుస్థితికి దిగజారిపోయాడన్నారు. దళితులకు జగన్ పీకింది, పొడిసింది ఏమి లేదు అని నేను అంటే, దళితుల్ని నేను అవమానించానని ఒక ఫేక్ వీడియో వదిలారు. ఆ వీడియో చూపించి నన్ను అడ్డుకోవడానికి వస్తున్నారు. బ్రదర్ భయం నా బయోడేటా లేదు. నేను ఏమి జగన్ లా పరదాలు కట్టుకొని పర్యటించడం లేదు కదా. భారతి రెడ్డికి ఛాలెంజ్ చేశాను సౌండ్ లేదు. తాడేపల్లి ప్యాలస్ ఫేక్ గ్యాంగ్ మొత్తం అడ్డంగా బుక్కయింది. అమ్మా భారతి రెడ్డి దళితులకు ఎప్పుడు క్షమాపణ చెబుతున్నారు? అని ప్రశ్నించారు.

**ఆర్.ఆర్.ఆర్ లో జగన్ నటిస్తే ఆస్కార్ వచ్చేది**

జగన్ ఒక గొప్ప డ్రామా ఆర్టిస్ట్. ఆర్ఆర్ఆర్ లో నటిస్తే ఆస్కార్ వచ్చేది. అందుకే జగన్ కి డ్రామా మోహన్ అని పేరు పెట్టా అని లోకేష్ చెప్పారు. బాబాయ్ హత్య గురించి పెద్ద డ్రామా వేసాడు. ముందు గుండెపోటు అని ప్రకటించాడు. తరువాత నారాసుర రక్త చరిత్ర అన్నాడు, తరువాత అల్లుడూ, కూతురు కలిసి చంపేశారు అన్నాడు. ఆస్తి తగాదాలు అని ఒకసారి అన్నాడు. రెండో పెళ్లి వలనే మర్డర్ జరిగింది అని ఒకసారి కట్టుకథ అల్లాడు. సునీల్ యాదవ్ తల్లిపై కన్నేసాడు కాబట్టే మర్డర్ చేసారు అంటూ ఇంకో కథ అల్లారు. కానీ ఫైనల్ గా తేలింది ఏంటి? అరెస్ట్ అయిన ఉదయ్ కుమార్ ఎవరు అవినాష్ రెడ్డి అనుచరుడు అని వివరించారు. ఇప్పుడు చెప్పండి హూ కిల్డ్ బాబాయ్? అబ్బాయ్ కిల్డ్ బాబాయ్. అది జగనాసుర రక్త చరిత్ర. కోడికత్తి అంటూ మరో డ్రామా వేసాడు. ఆఖరికి ఎన్ఐఏ ఏమి చెప్పింది? కోడికత్తి జగన్ డ్రామా తప్ప నిజం లేదని తేల్చేసింది. కోడి కత్తి లో కుట్ర లేదు మొత్తం జగన్ అల్లిన కథే అని ఎన్ఐఏ తేల్చేసింది. ఢిల్లీ వెళ్లి 35 మంది కమ్మ డిఎస్పీలకు ప్రమోషన్లు ఇచ్చారు అంటూ డ్రామా చేసాడు. అసెంబ్లీ సాక్షిగా అదంతా జగన్ ఆడిన డ్రామా అని తేలిపోయింది అని వివరించారు. హోంమంత్రి మేకతోటి సుచరిత అసెంబ్లీ సాక్షిగా ప్రమోషన్లు ఇచ్చిన వారిలో కేవలం 5మందే కమ్మ వారని మిగిలిన వారంతా అన్ని కులాల వారు ఉన్నారని ఆధారాలు విడుదల చేసి జగన్ పెద్ద డ్రామా ఆర్టిస్ట్ అని తేల్చేసారు. డ్రామా మోహన్ నీకు సిగ్గు లేదా? ఇంకా ఎంత కాలం ప్రజల్ని మోసం చేస్తావ్? అని ప్రశ్నించారు.

డ్రామా మోహన్ ఒక ఫిట్టింగ్ మాస్టర్. ఆయన ఎలా ఫిట్టింగ్ పెడతాడో మీకు చెబుతాను. డ్రామా మోహన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. డ్రామా మోహన్ కట్టింగ్ మాస్టర్. ఎం కట్ చేసాడో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, విదేశీ విద్య కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. దేశ చరిత్ర లో 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ డ్రామా మోహన్ అని వివరించారు.

**డ్రామా మోహన్ యువతను మోసం చేశాడు**

జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జీఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. ఖైదీలకు 2 వేల రూపాయల మెస్ ఛార్జీలు ఇస్తుంటే, విద్యార్థులకు మాత్రం వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నాడు అని లోకేష్ ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. డ్రామా మోహన్ మహిళల తాళిబొట్లు తెంచుతున్నాడు. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడు. మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి 25వేల కోట్లు అప్పు తెచ్చాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు అని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు.

**రైతుల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్న డ్రామా మోహన్**

డ్రామా మోహన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు,మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అని లోకేష్ హెచ్చరించారు. డ్రామా మోహన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. మీకు తెలియకుండా మీ వస్తువు దొంగిలిస్తే దొంగ అంటాం. ఏకంగా పోలీసుల డబ్బులే కొట్టేసాడు డ్రామా మోహన్. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడుఅని ఆరోపించారు. బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు డ్రామా మోహన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేశాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కులధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం. అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లోమార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తాం అని హామీ ఇచ్చారు.

**దళిత ద్రోహి ఈ డ్రామా మోహన్**

దళితులపై వైసిపి పాలనలో దమనకాండ కొనసాగుతూనే ఉందని లోకేష్ పేర్కొన్నారు. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారు అని ఆరోపించారు. మైనార్టీ సోదరులకు పవిత్ర రంజాన్

# 'ఫేక్' ప్రచారాలు అన్నీ రివర్స్

(మొదటిపేజీ తరువాయి)

మరోవైపు లోకేష్‌లు ఇరువురూ వైసీపీ నాయకులపై పదునైన అస్త్రాలు సంధిస్తున్నారు. బాధితులకు అండగా వుండి భరోసా ఇస్తున్నారు. అదేవిధంగా అభివృద్ధి, సంక్షేమం విషయంలో టిడిపి హయాంలో మేము ఇలా చేశాం, మీరేం చేస్తున్నారు చెప్పండి అంటూ సెల్ఫీ ఛాలెంజ్ లు విసురుతున్నారు. అధికార పార్టీ పత్రిక లోకేష్ పై విషం చిమ్ముతూ రాసిన కథనాలపై రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. లోకేష్ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ దళితులను కించపరిచారనే విష ప్రచారానికి తెరదీసింది. దానిపై లోకేష్ తాను మాట్లాడిన అసలు వీడియోను బహిరంగంగా విడుదల చేశారు. సాక్షి యాజమాన్యాన్ని సవాల్ చేశారు. వీటిలో ఏ ఒక్క దానికీ జవాబు చెప్పే స్థితిలో అధికార పార్టీ నాయకులు లేరు. సాక్షి పత్రిక యాజమాన్యం పై రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. కేసులు నమోదు చేయని పక్షంలో న్యాయపోరాటానికి సైతం టిడిపి శ్రేణులు సిద్ధమయ్యాయి. అదేవిధంగా చంద్రబాబు పై గతంలో వైసీపీ నాయకులు చేసిన ప్రచారాలు అన్నీ అభూత కల్పనలు అని ఉన్నతస్థాయి దర్యాప్తు సంస్థలే నిగ్గు తేల్చాయి. కోడి కత్తి కేసులో ఏవిధమైన కుట్ర కోణం లేదని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఐ ఎ నిగ్గు తేల్చింది. అదేవిధంగా పింక్ డైమండ్, నారాసుర రక్త చరిత్ర కథనాలు పూర్తిగా కట్టుకథలేనన్న విషయం స్పష్టమైంది. వీటన్నింటి పై చంద్రబాబు పరువునష్టం దావా వేశారు. ఒకవైపు చంద్రబాబు, మరో వైపు లోకేష్ లు ఇరువురూ ప్రజాక్షేత్రంలో అధికార పక్షాన్ని నిలదీస్తూనే, న్యాయపోరాటాలకు సన్నద్ధం అయ్యారు. దీంతో పార్టీ శ్రేణులకు సైతం మనో స్థైర్యం పెరిగింది. మరింత తెగింపుతో పోరాటాలకు సన్నద్ధం అవుతున్నారు.

చైతన్యరథం

# వివేకాది జగనాసుర రక్తచరిత్ర





(II తరువాయి)

శుభాకాంక్షలు. మైనారిటీలను వైసిపి ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లికి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బిజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు, ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదుఅని వివరించారు.



**జగన్ పాలనలో రెడ్లకు గౌరవం లేదు**

పత్తికొండలో ఉన్న రెడ్డి సోదరులు కూడా ఒక్క సారి ఆలోచించండి. మీరు జగన్ ని గెలిపించడం కోసం ఆస్తులు అమ్ముకున్నారు. ఇప్పుడు మీకు కనీస గౌరవం ఉందా? కేవలం పెద్దిరెడ్డి, సజ్జల రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి తప్ప మిగిలిన రెడ్లు ఎవరైనా బాగుపడ్డారా? అని ప్రశ్నించారు. డ్రామా మోహన్ నేను రాయలసీమ బిడ్డ అంటాడు కానీ ఆయన రాయలసీమ కు పట్టిన క్యాన్సర్ గడ్డ. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుంది. టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది 11 వేల కోట్లు. జగన్ 4 ఏళ్లలో ఖర్చు చేసింది 2,700 కోట్లు మాత్రమే. రాయలసీమ రైతులకు టిడిపి హయాంలో ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసాడు జగన్ రెడ్డి. ఎస్సి,ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ, మిగిలిన వారికి 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమత్తు కూడా మర్చిపోయాడు. ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. రిలయన్స్, అమరరాజా, జాకీ వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారుఅని ఆవేదన వ్యక్తం చేశారు.

**పత్తికొండలో శ్రీదేవి దోపిడీ ఫుల్. అభివృద్ధి నిల్.**

పత్తికొండ ఎమ్మెల్యే పేరు శ్రీదేవి. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారు అని మీరు భారీ మెజారిటీ తో గెలిపించారు. కానీ జరిగింది ఏంటి? నియోజకవర్గాన్ని, ప్రజల్ని గాలికి వదిలేసి ఫ్యామిలీ మాఫియాని రంగంలోకి దింపారు. ఆమె నేను నియోజకవర్గం లోకి రాకముందే నా అవినీతి గురించి మాట్లాడొద్దు అని ప్రెస్ మీట్ పెట్టారు. నేను మాట్లాడనంత మాత్రాన మీరు చేసిన అవినీతి మాయం అవుతుందా శ్రీదేవి గారు? అని లోకేష్ ప్రశ్నించారు. ప్రతి రోజూ సాయంత్రం ఫ్యామిలీ మాఫియా మొత్తం కూర్చొని వాటాలు వేసుకుంటారు. పత్తికొండ ని కేకు ముక్కల్లా కోసి ఫ్యామిలీ మాఫియాకు పంచేసారు శ్రీదేవి. శ్రీదేవి కొడుకు రామ్మోహన్ రెడ్డి, బంధువులు ప్రదీప్ రెడ్డి, జగన్నాథ రెడ్డిలకు ఒక్కో మండలాన్ని పంచేశారు. ఇసుక, మట్టి, అక్రమ మద్యం రవాణా, భూకబ్జాలకు పాల్పడుతూ ఫ్యామిలీ మాఫియా పత్తికొండను దోచుకుంటుంది అని ఆరోపించారు. ఈరోజు చెర్లకొత్తూరు కు చెందిన దళిత రైతులు నన్ను కలిశారు. వారు 1986 లో కొన్న 25 ఎకరాల భూమిని ఎమ్మెల్యే అనుచరులు, కుటుంబ సభ్యులు కొట్టేశారు. దానికి సంభందించిన ఆధారాలు కూడా నా వద్ద ఉన్నాయన్నారు. వెల్దుర్తి, కృష్ణగిరి మండలాల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. మద్దికెర రైల్వేస్టేషన్ లో కప్పం కట్టలేదు అని రైల్వే కాంట్రాక్టర్ పై దాడి చేసి వాహనాలు ఎత్తుకెళ్లారు ఫామిలీ మాఫియా సభ్యులు. బంగారు గనుల యజమానులను బెదిరించి పనులు జరగకుండా ఆపేశారు. అంగన్వాడీ టీచర్ల నియామకాలకు ఒక్కొక్కరి నుంచి 3 లక్షల వరకు, సబ్ స్టేషన్లలో ఆపరేటర్ల నియామకం కోసం ఒక్కో అభ్యర్థి నుంచి 12 లక్షలు తీసుకున్నారు. టమాటో మార్కెట్ ని కూడా వదలలేదు ఈ ఫ్యామిలీ మాఫియా. వ్యాపారస్తులను బెదిరించి కమిషన్లు వసూలు చేస్తున్నారు. ఆఖరికి రేషన్ బియ్యాన్ని కూడా అక్రమ రవాణా చేస్తుంది ఈ ఫ్యామిలీ మాఫియా. పార్వతికొండ,బుజుగుండ్ల కొండ నుండి ఎర్రమట్టి తరలించి సొమ్ము చేసుకున్నారు. ఇక్కడ నుండి ఇసుకను బెంగుళూరు కి తరలిస్తారు. ఆ బల్లు తిరిగివచ్చేప్పుడు కర్ణాటక మద్యం ఇక్కడికి తెచ్చి అమ్మేస్తారు. పత్తికొండ చెరువుని కూడా కబ్జా చేస్తున్నారు ఈ ఫ్యామిలీ మాఫియా. జగన్ పాదయాత్ర లో పత్తికొండ కి వచ్చినప్పుడు నియోజకవర్గంలోని చెరువులు నింపి నియోజకవర్గానికి నీటి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. శ్రీ దేవి గారు ఆ హామీ ఎం అయ్యింది? టమోటా జ్యూస్ ఫాక్టరీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తాం అన్నారు. శ్రీ దేవి గారు ఆ హామీ ఎం అయ్యింది? అని ప్రశ్నించారు.

**టిడిపి హయాంలోనే పత్తికొండ అభివృద్ధి**

సాగు, తాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. సిసి రోడ్లు, పంచాయతీ భవనాలు, పేదలకు టిడ్కో ఇల్లు, పాఠశాల భవనాలు, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసింది టిడిపి. టిడిపి హయాంలో 1600 కోట్లు ఖర్చు చేసి పత్తికొండ ని అభివృద్ధి చేసింది టిడిపి. పత్తికొండ లో టమాటో రైతులు ఎదుర్కుంటున్న సమస్యలు నాకు తెలుసు. టిడిపి హయాంలో టమాటో వాల్యూ చైన్ కార్యక్రమం రూపొందించాం. వైసిపి ప్రభుత్వం ఆ ప్రాజెక్టు ఆపేసింది. విత్తనం నుండి గిట్టుబాటు ధర కల్పించడం వరకూ టమాటో రైతుల్ని ఆదుకుంటాం. కోల్డ్ స్టోరేజ్లు, కెచప్ ఫ్యాక్టరీలు, ప్రాసెసింగ్యూనిట్లు తీసుకొస్తాం. స్థానికంగా ఉద్యోగాలు దొరక్క బెంగుళూరు, హైదరాబాద్ వలస వెళ్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పత్తికొండ, డోన్ నియోజకవర్గాల్లో కరువు పల్లెలకు తాగు, సాగునీరు అందించాలని టీడీపీ ప్రభుత్వంలో నాటి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తిలు 68 చెరువులకు హంద్రీనీవా కాలువ నుంచి కృష్ణా జలాలు ఇవ్వాలని రూ.253 కోట్లతో 68 చెరువులు లిఫ్ట్ స్కీమ్ కు శ్రీకారం చుట్టారు. 65 శాతం పనులు పూర్తి చేశారు. మరో ఆరు నెలలు ఉంటే వంద శాతం పనులు పూర్తి చేసి కరువు గ్రామాలకు చంద్రబాబే కృష్ణా జలాలు ఇచ్చేవారు. ఇంతలో ఎన్నికలు వచ్చి.. జగన్ సీఎం అయ్యారు. నాలుగేళ్లు అయినా 35 శాతం పనులు పూర్తి చేయలేదన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు పందికోన (పత్తికొండ) రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువల కింద పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. ప్రస్తుతం 15-20 వేల ఎకరాలకు కూడా ఇవ్వడం లేదు. పెండింగ్ పనులు పూర్తి చేస్తే 80 వేల ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీరు ఇవ్వవచ్చు. పత్తికొండ పట్టణం సహా 85 శాతం గ్రామాల్లో తీవ్ర తాగునీటి సమస్య ఉంది. చంద్రబాబు ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి పందికోన రిజర్వాయరు నుంచి పైపులైను వేసి పత్తికొండ టౌన్ నీటి కొంతవరకు తీర్చారు. టౌన్ పెరుగుతుండడంతో సమస్య తీవ్రం అవుతుంది. వర్షాకాలంలో ఖరీఫ్ పంటలు అయిపోగానే ఊళ్లకు ఊళ్లు బెంగళూరు, హైదరాబాదు, గుంటూరు ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. వలసల నివారణకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి స్థానికంగా ఉపాధి దొరికేలా చర్యలు తీసుకుంటాం. పెండింగ్ లో ఉన్న సాగు, తాగు నీటి ప్రాజెక్టులు పూర్తిచేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం. పత్తికొండ ఫ్యామిలీ మాఫియా టిడిపి కార్యకర్తల్ని, నాయకుల్ని వేధించింది. కొంత మంది అధికారులు లైన్ దాటి అక్రమ కేసులు బనాయించారు. టిడిపి అధిరంలోకి వచ్చిన వెంటనే వడ్డీతో సహా వెన్నకి ఇచ్చే బాధ్యత నాది. జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి అక్రమ కేసులు పెట్టిన అధికారుల పై చర్యలు తీసుకుంటాం. టిడిపి అధికారంలోకి వచ్చిన మూడు ఏళ్లలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించే బాధ్యత నాదిఅని లోకేష్ హామీ ఇచ్చారు.

## టిడిపిలోకి వలసలు ప్రారంభం

(మొదటిపేజి తరువాయి)

వైపు చూస్తున్నారు. కొద్దిరోజుల క్రితం రాష్ట్రంలోనే సీనియర్ నాయకులలో ఒకరుగా వున్న మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ టిడిపి లో చేరిన అనంతరం ఆయన అనుచరులంతా క్యూ కట్టసాగారు. వివిధ పార్టీలలో వున్న కన్నా అనుచరులు టిడిపిలో చేరనారంభించారు. వినుకొండ పట్టణంలో అధికార పార్టీకి చెందిన ఒక కౌన్సిలర్ తన అనుచర గణంతో 16వ తేదీన టిడిపి లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. వినుకొండ లో 6 వ వార్డు నుంచి వైసీపీ కౌన్సిలర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గంధం కృష్ణవేణి, ఆమె భర్త కోటేశ్వరరావు లతో పాటు, గంధం సుబ్బారావు తదితరులు అధికార పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. వీరంతా అక్కడ ఒక బలమైన సామాజిక వర్గానికి చెందిన వారు కావటంతో వారి చేరికకు ప్రాధాన్యత ఏర్పడింది. మాజీ మంత్రి కన్నా, వినుకొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ జీవి ఆంజనేయులు ల సమక్షంలో 16 వ తేదీన వారంతా టిడిపి లో చేరనున్నారు. కన్నా తో పాటు ఇప్పటికే వివిధ సామాజిక వర్గాలకు చెందిన బలమైన నాయకులు టిడిపిలో చేరిన విషయం తెలిసిందే. బిజెపి లో వివిధ రాష్ట్రాలకు ఇంచార్జీ గా పనిచేసిన ఓబిసీ మోర్చా నాయకుడు తాళ్ళ వెంకటేష్ యాదవ్, కృష్ణా జిల్లా లో వంగవీటి కుటుంబానికి, మాజీ కేంద్రమంత్రి శివశంకర్ కుటుంబానికి సన్నిహితుడైన, విజయవాడ సూపర్ బజార్ మాజీ చైర్మన్ అడపా నాగేంద్రం, దివంగత టిడిపి మాజీ ఎంపి ఎస్ ఎం లాల్ జాన్ బాషా సోదరుడు నిజాముద్దీన్, వంటి వారు టిడిపి లో చేరారు. వివిధ సామాజిక వర్గాలలో పట్టు వున్న నాయకులు చేరుతుండటంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. వివిధ జిల్లాలలో వున్న తన అనుచరులను టిడిపి లోకి రప్పించేందుకు కన్నా చర్చలు జరుపుతున్నారు. అదే క్రమంలో వైసీపీలోని కొంతమంది కీలక నాయకులు సైతం టిడిపి తీర్థం పుచ్చుకునేందుకు తహతహ లాడుతున్నట్టు చెబుతున్నారు. అయితే వారి చేరికలు టిడిపి అధినేత చంద్రబాబు ఆమోదం తెలపాల్సి వుంది. కీలక నేతలు టిడిపి లో చేరిన పక్షంలో ఆయా నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా వుండేలా చంద్రబాబు ఆచితూచి నిర్ణయం తీసుకుంటున్నారు. రాజకీయ అవసరాలకంటే పార్టీ శ్రేణుల మనోభావాలకే చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

# ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం పెండింగ్ బిల్లులు అందిస్తాం

- నారా లోకేష్ -



డోన్ నియోజకవర్గం ఎస్.రంగాపురం ఎన్టీఆర్ హౌసింగ్ లబ్ధిదారులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. టిడిపి హయాంలో ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద గ్రామంలో నిర్మించుకున్న ఇళ్లకు ప్రస్తుత ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోంది. ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీకి సిసి రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించలేదు. అప్పులుచేసి ఇళ్లు పూర్తిచేసుకున్న మేము తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. టిడిపి అధికారంలోకి వచ్చాక పెండింగ్ బిల్లులు ఇప్పించి, సిసి రోడ్లు నిర్మించండి అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ పేదలపై కక్షసాధింపు వైఖరి ప్రదర్శిస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో అసంపూర్తిగా నిలచిపోయిన సుమారు 2లక్షల ఇళ్లకు గత టిడిపి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఇళ్లనిర్మాణం పూర్తిచేసింది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు అందజేస్తాం. రంగాపురం ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో సిసి రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు.

# సోలార్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు

నారా లోకేష్ వెల్లడి



పత్తికొండ నియోజకవర్గం శభాష్ పురం గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. శభాష్ పురం గ్రామంలో సాగు, తాగునీటి సమస్య అధికంగా ఉంది. వేసవిలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్, పైప్ లైన్, కుళాయిలు లేకపోవడంతో కిలోమీటరు దూరంలో ఉన్న పొలాల బోర్ల వద్దకువెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. గత ప్రభుత్వంలో గ్రామంలో బోర్లు వేయించారు, పైప్ లైన్ వేసేలోపు ప్రభుత్వం మారిపోవడంతో పనులు నిలచిపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించకపోవడంతో ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సి వస్తోంది. పత్తికొండ, తుగ్గలిలో ఎటువంటి పరిశ్రమలు లేకపోవడంతో నిరుద్యోగులకు పొట్టచేతబట్టుకొని సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందిఅని వారు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీరు అందించే పథకానికి శ్రీకారం చుట్టాం. 30శాతం పనులు పూర్తయ్యాక ప్రభుత్వం మారిపోయింది. వైసిపి అధికారంలోకి వచ్చాక ఆ పథకానికి రాష్ట్రప్రభుత్వ వాటా నిధులు ఇవ్వకుండా పనులు ఆపేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటింటికీ కుళాయి పథకాన్ని పూర్తిచేస్తాం. పత్తికొండ నియోజకవర్గంలో సోలార్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

# 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం పంచాయతీలకు అధికారాలు

నారా లోకేష్ హామీ



పత్తికొండ నియోజకవర్గం గుడిసె గుప్పరాలలో సర్పంచ్ ల సంఘం ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థను సర్పంచుల అధీనంలోకి తీసుకురావాలి. పంచాయితీలకు చెందాల్సిన నిధులను సిఎఫ్ఎంఎస్, పిడి ఎకౌంట్ల నుంచి రాష్ట్రప్రభుత్వం మాకు చెప్పకుండా ప్రభుత్వ పథకాలకు మళ్లిస్తోంది. 2022-23 ఆర్థికసంవత్సరానికి కేంద్రం విడుదల చేసిన ఆర్థికసంఘం నిధులు వెంటనే పంచాయితీల కు ఇవ్వాలి. గ్రామసచివాలయాలకు ప్రభుత్వం ఇస్తున్న రూ.20లక్షల నిధులను ఎమ్మెల్యే ద్వారా కాకుండా సర్పంచ్ ల ద్వారా అభివృద్ధి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలి. పంచాయితీల విద్యుత్ బిల్లులు, క్లాప్ మిత్రుల జీతాలు పాతపద్ధతిలోని రాష్ట్రప్రభుత్వం చెల్లించాలి. జాతీయ ఉపాధి పథకం నిధులను ఉపాధి హామీ చట్టం ప్రకారం గతంలో మాదిరి సర్పంచ్ లకు ఇవ్వాలి. సర్పంచ్, ఎంపిటిసిలకు రూ.15వేలు, ఎంపిపి, జడ్ పిటిసి లకు రూ.30వేలు గౌరవవేతనం చెల్లించాలి అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. 73,74 రాజ్యాంగసవరణల ద్వారా స్థానికసంస్థలకు సంక్రమించిన అధికారాలను సమాంతర వ్యవస్థల ద్వారా జగన్ ప్రభుత్వం హైజాక్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీలకు కేంద్రం ఇచ్చిన రూ.7,880 కోట్ల నిధులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దొంగిలించింది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయితీలకు నిధులు ఇచ్చి, బలోపేతం చేస్తాం. సర్పంచ్ ల గౌరవ, ప్రతిష్టలు పెంచేలా వారికి 73,74 రాజ్యంగ సవరణల ప్రకారం అధికారాలు ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



# పేదలకు పక్కా గృహాలు నిర్మిస్తాం

- నారా లోకేష్ హామీ -

డోన్ నియోజకవర్గం కలచట్ల గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. గ్రామంలో అంతర్గత రోడ్లను తవ్వేసి వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వేసవిలో తాగు, సాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. గ్రామ చెరువును హంద్రీనీవా జలాలతో నింపాలి.

గ్రామంలో ఇళ్లు లేనివారికి పక్కా గృహాలు నిర్మించాలిఅని కోరారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డికి దోచుకోవడం, దాచుకోవడం తప్ప గ్రామాల అభివృద్ధిపై శ్రద్ధలేదు. టిడిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ. సిసి రోడ్లు వేశాం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కలచట్ల చెరువుకు హంద్రీనీవా నీళ్లిస్తాం. గ్రామంలో ఇళ్లు లేని పేదలకు పక్కా గృహాలు నిర్మిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

# అక్రమకేసులపై జుడీషియల్ విచారణ జరిపిస్తాం

- నారా లోకేష్ వెల్లడి -



పత్తికొండ నియోజకవర్గం డీసీ కొండ గ్రామ ప్రజలు, టిడిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో 2020 సెప్టెంబర్ 8న టీడీపీ కార్యకర్తలు, సానుభూతిపరులపై వైసిపి గూండాలు దాడి చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయకుండా, మాపైనే రివర్స్ కేసులు పెట్టారు.

నెల రోజులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పి, 42రోజులు సబ్ జైల్లో పెట్టించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మాపై ఉన్న అక్రమ కేసులు రద్దు చేయాలి. మాపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాజారెడ్డి రాజ్యంగాన్ని అమలుచేస్తూ టిడిపి కార్యకర్తలను ఊచకోత కోస్తూ రాక్షానానందం పొందుతున్నారు.జగన్ అధికారంలోకి వచ్చాక 45మంది టిడిపి నాయకులు, కార్యకర్తలను హత్యచేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3,400 మంది టీడీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయి. అచ్చెన్నాయుడు, కొల్లురవీంద్ర, కళావెంకట్రావు, చింతమనేని ప్రభాకర్, పట్టాభి వంటి 100మందిపై తప్పుడు కేసులు బనాయించారు. ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం 2021లో 21,880 దాడుల ఘటనలు చోటుచేసుకున్నాయి. పోలీసులు ఏకపక్ష వైఖరి అవలంభించి టీడీపీ కార్యకర్తలను అక్రమ కేసుల్లో ఇరికించారు. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి పై సుమారు 80కేసులు పెట్టారు. తాడపత్రి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు 249మందిని అక్రమ కేసుల్లో జైలుకు పంపారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అక్రమ కేసులపై జ్యుడీషియల్ విచారణ జరిపిస్తాం. పనిగట్టుకొని టిడిపి నేతలను వేధించిన పోలీసులను సర్వీసునుంచి తొలగించి జైలుకు పంపుతాం అని లోకేష్ వెల్లడించారు.

# సజ్జల బృందం ఫేక్ వీడియాలతో ఫేక్ ప్రచారానికి తెర లేపారు: వర్ల రామయ్య

తెలుగుదేశంపార్టీ నాయకుల ముసుగులో, ప్రజల్ని రెచ్చగొట్టడమే ధ్యేయంగా, ప్రాంతాలు, మతాలు, కులాలమధ్య చిచ్చుపెట్టేలా కొందరు విద్వేషాలు రాజేస్తున్నారని, ఆకోవకు చెందిన ఒక దిక్కుమాలిన వెధవే కడపకు చెందిన రామాల మన్విత్ కృష్ణారెడ్డి అని, వాడే ఫేక్ బ్యాక్ గ్రౌండ్ తో ఫేక్ టీడీపీనాయకుడిలా చెలామణి అవుతూ, ఆర్.ఎం.కే.ఆర్ యూట్యూబ్ ఛానల్ నడుపుతూ జగన్ రాజకీయలబ్ధికోసం చేయాల్సిన ఛండాలమంతా చేస్తున్నాడు అని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్లరామయ్య తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి సజ్జల రామకృష్ణారెడ్డి, అతని కొడుకు భార్గవ్ రెడ్డి, కరుడుగట్టిన వైసీపీ నాయకుడు రామాల మన్విత్ రెడ్డి ఫేక వీడియాలతో ఫేక్ ప్రచారానికి తెరలేపారు.



"వైసీపీ సోషల్ మీడియా విభాగాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి కొడుకు భార్గవ్ రెడ్డి చూస్తున్నాడు. అతను ఆపార్టీ సోషల్ మీడియాను ఎంతదుర్మార్గంగా నడిపిస్తూ, తిరిగి జగన్ ను ముఖ్య మంత్రిని చేయడానికి దారుణాలు అన్నీ చేయిస్తున్నాడు. వైసీపీకి చెందిన మన్విత్ కృష్ణారెడ్డి, మీడియాతో మాట్లాడుతున్నట్లు ఒక వీడియో రిలీజ్ చేయడం...దానిలో టీడీపీనాయకుడిగా వేషం వేయడం.. బ్యాక్ గ్రౌండ్ లో చంద్రబాబు బొమ్మపెట్టడం ప్రజల్ని ఏమార్చడానికి కాదా? జగన్ ను ముఖ్యమంత్రిని చేయడంకోసం బ్యాక్ గ్రౌండ్ మార్చిన మన్విత్ కృష్ణారెడ్డి లాంటి వెధవలు రేపు తల్లిదండ్రుల్ని, భార్యల్ని కూడా మారుస్తారు. జగన్ అధికారంలోకి రావడానికి ఇలాంటి పెడదారుల్నే ఎంచుకుంటారు అంటాం.. కాదని చెప్పగలరా? జగన్‌ను మరలా ముఖ్యమంత్రిని చేయడానికి సజ్జల, అతనికొడుకు భార్గవ్ రెడ్డిలు ఇలాంటి నీతిమాలిన పనులకు ఎన్నాళ్లు పాల్పడతారు? మన్విత్ కృష్ణారెడ్డి పేరు, ఊరు, చేసే పని అంతా అబద్ధమే. ఒకసారి కృష్ణ అని..మరోసారి కృష్ణాచౌదరి అని పేరుపెట్టుకొని సోషల్ మీడియాలో మాట్లాడుతూ, కా వాలనే ప్రజల్లో టీడీపీపై విద్వేషాలు రాజేస్తున్నాడు. 2004లో ఏమీలేని జగన్, ఇప్పుడు అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి ఎలా అయ్యాడో ప్రజలకు అర్థమైంది. సరైన సమయంలో వారు సరైనరీతిలో ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి సమాధానం చెబుతారు. ఇదేపంథాను అనుసరిస్తే జగన్ కూడా చరిత్రలో ఒక ఫేక్ ముఖ్యమంత్రి గానే నిలిచిపోతాడు" అని రామయ్య తేల్చి చెప్పారు.

## అవినీతి సొమ్మంతా జగన్ దగ్గరే వుంది: బోండా ఉమా



కోడికత్తి శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జగన్ రెడ్డి ఫోటోతో కూడిన ఫ్లెక్సీ వేశాడు. అతను జగన్ రెడ్డి వీరాభిమాని అని స్వహస్తాలతో రాసిన 11 పేజీల లేఖ రుజువు చేసింది. కోడికత్తి శ్రీనివాసరావుకు ఏ రకంగా కూడా తెలుగుదేశం పార్టీతో సంబంధం లేదని ఎన్ఐఏ తన కౌంటర్ పిటిషన్ పేరా నెం.6లో స్పష్టం చేసింది. వ్యవస్థల్ని మేనేజ్ చేయగల అధికారం, రూ.2 లక్షల కోట్ల అవినీతి డబ్బు జగన్ రెడ్డి దగ్గర ఉంది తప్ప.. టీడీపీ వద్ద లేదు. తన అవినీతి కేసులో నాలుగేళ్లుగా కోర్టు వాయిదాలకు హాజరవ్వడం లేదంటే ఎవరికి వ్యవస్థల్ని మేనేజ్ చేసే శక్తి ఎవరికి ఉందో దీన్ని బట్టి అర్థమవుతోంది. ముఖ్యమంత్రిగా జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్‌లకు లభించని మినహాయింపు జగన్ రెడ్డి ఎలా పొందారు? తన అవలక్షణాలను, అడ్డదారుల్ని ఎదుటి వారికి అంటగట్టి తన దొంగ బుద్ధుల్ని కప్పిపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అలిపిరి బాంబ్ బ్లాస్ట్ నేరస్తులకు జగన్ రెడ్డి అనుచరుడు ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి సెల్‌ఫోన్లు సరఫరా చేసినట్లు రుజువైంది. అలిపిరి బాంబ్ బ్లాస్ట్, పరిటాల రవి హంతకులతో జగన్ రెడ్డి చేతులు కలిపినట్లు ఆరోపణలున్నాయి. కొల్లం గంగిరెడ్డి ఎర్రచందనం కేసుల్లో కడప జైల్లో ఉండగా జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 2019 ఆగస్టులో బెయిల్ ఎలా వచ్చింది? 26 ఎర్రచందనం కేసులు, బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలకు సంబంధించిన కేసులున్న వ్యక్తికి జగన్ రెడ్డి ప్రభుత్వ లాయర్ల సహకారం లేకుండా బెయిల్ ఎలా సాధ్యమైందో పేర్ని నాని సమాధానం చెప్పాలి. కొల్లం గంగిరెడ్డి కుటుంబం వైసీపీలో కొనసాగుతోందన్న విషయం వాస్తవం కాదా? కోడికత్తి శ్రీను గానీ, అతని కుటుంబం గానీ టీడీపీలో లేదని అన్నారు.

## తప్పుడు ప్రచారం జగన్ మీడియాకు అలవాటే: ఎంఎస్ రాజు



లోకేశ్ ధాటికి తట్టుకోలేకనే సాక్షిమీడియా, జగన్ విసిరే ఎంగిలి మెతుకులు తినే వైసీపీ సోషల్ మీడియా విషప్రచారానికి తెరలేపింది. యువగళం పాదయాత్రలో డోన్ నియోజకవర్గంలో దళితులతో ముఖాముఖి కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడిన దాన్ని వక్రీకరిస్తూ, దళితులు పీకింది ఏమిలేదు అని లోకేశ్ అన్నట్టు తప్పుడుప్రచారం చేయడం జగన్, అతని దిక్కు మాలిన మీడియా సాక్షికి, అతని చిల్లరకు కక్కుర్తిపడే పేటీఎం బ్యాచ్ కే చెల్లింది. గతంలో చంద్రబాబుపైకూడా సాక్షి మీడియా, జగన్ పేటీఎమ్ బ్యాచ్ ఇలానే దుర్మార్గంగా విషప్రచారం చేసింది. "తెలిసితెలిసి ఎవరైనా పేదరికంలో పుట్టాలని అనుకుంటారా దళితులే ఎక్కువగా పేదరికంలో మగ్గిపోతున్నారు" అని చంద్రబాబు అంటే, దాన్ని వక్రీకరించి, తెలిసితెలిసి ఎవరైనా దళితులుగా పుట్టాలని అనుకుంటారా అని చంద్రబాబు అన్నట్టు ప్రాపకాండ చేశారు. అలానే పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉన్నట్టు, అమరావతి, పోలవరం, పట్టిసీమ నిర్మాణంలో చంద్రబాబు అతనిప్రభుత్వం అవినీతిచేసిందని భారీస్థాయిలో దుష్ప్రచారం చేశారు. ఉన్నదాన్నిలేనట్టు.. లేనిదాన్ని ఉన్నట్టు ప్రజల్ని నమ్మించడానికి, జగన్ అతని అవినీతి మీడియా దుర్మార్గంగా ప్రవర్తిస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నాజగన్ తనచేతిలో ఉన్న ఫేక్ మీడియా సాయంతో ఫేక్ ప్రచారాన్నే నమ్ముకుంటున్నాడు. రూ.7వేలకోట్ల ఎస్సీ కార్పొరేషన్ నిధుల్ని, రూ.28వేలకోట్ల ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్ని దారిమళ్లించినప్పుడు దళితమంత్రులు ఎందుకు నోరెత్తలేదు? దళితులకు నిజమైన సంక్షేమం అందించి, వారిని ఆర్థికంగా, సామాజికంగా వృద్ధిలోకి తీసుకొచ్చింది టీడీపీ, చంద్రబాబే. సాక్షాత్తూ హైకోర్టే వైసీపీ ప్రభుత్వం ఎస్సీకార్పొరేషన్ నిధులు దారిమళ్లించింది అనిచెబితే, ప్రభుత్వంలోని దళితమంత్రులు ఏంచేశాని ప్రశ్నించారు.

# వక్రీకరించి ప్రచారం చేశారు

ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయ స్వామి



లోకేష్ బాబు తన పాదయాత్రలో దళితుల సమస్యల గురించి మాట్లాడుతూ పెద్ద పొడిచింది లేదు, పీకింది లేదు అని జగన్‌ని ఉద్దేశించి మాట్లాడితే.. సాక్షి మీడియాలో దాన్ని వక్రీకరించి ప్రచారం చేశారు. ఎంత వక్రీకరించి ప్రచారం చేసుకున్నా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. దళితులకు ఉన్న పథకాలను రద్దు చేసింది వైసీపీ ప్రభుత్వమేనన్న విషయం ప్రజలందరికీ తెలుసని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గతంలో శాసనసభలో అంబేద్కర్ గారి 125వ జయంతి సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలను కూడా వక్రీకరించి ప్రచారం చేశారు. దళితులు ఎవరైనా పేద కుటుంబంలో పుట్టాలనుకుంటారా? అని చంద్రబాబు నాయుడు మాట్లాడితే.. ఆ మాటలను కూడా వక్రీకరించారు. ఇటువంటి తప్పుడు కథనాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్నారనేందుకు ఇలాంటి నిదర్శనాలు కోకొల్లలు. మొన్న అసెంబ్లీలో నాపై దాడి జరిగితే వైసీపీ నాయకులు తాము స్పీకర్ పై దాడి చేసినట్లు వక్రీకరించి మాట్లాడారు. ప్రజలు వీటన్నింటినీ గమనిస్తున్నారు.. దళితులకు అన్యాయం చేసింది వైసీపీ ప్రభుత్వమే. ప్రభుత్వ సలహాదారులుగా దళితులను ఎందుకు పెట్టలేదని కొందరు జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించగా.. సలహాదారులుగా ఉండడానికి మేధావులు, సమర్థులు ఉండాలి అని జగన్మోహన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. అంటే దళితులలో సమర్థులు మేధావులు లేరనా ఆయన ఉద్దేశం. మొన్న పల్నాడు జిల్లాలో ఐఏఎస్ ఆఫీసర్ అయిన కలెక్టర్‌ని జగన్ మోహన్ రెడ్డి తో పాటు మంత్రులు నిలబెట్టి అవమానపరిచారు. ఇటీవల మార్కాపురం పర్యటనలో జగన్ బంధువును అడ్డుకున్నాడని జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్ ను పక్కన పెట్టి జగన్ రెడ్డి చుట్టమైన మాజీ మంత్రిని పిలిచి ఆయన చేత బటన్ నొక్కించి మంత్రిని అవమానపరిచారని అన్నారు.

# జగన్ అవినీతి పుత్రిక సాక్షి : పాతర్ల రమేష్

అంబేద్కర్ జయంతి నాడు లోకేష్ వ్యాఖ్యలను వైసీపీ నాయకులు వక్రీకరించారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ జయంతి నాడు అంబేడ్కర్ పేరుపై నారా లోకేష్ వ్యాఖ్యల ను వక్రీకరిస్తూ తప్పుడు వార్తలు వ్రాశారు. ఆయనపై దుష్ప్రచారం చేశారు. జగన్ అవినీతి పుత్రిక సాక్షి గతంలోనూ చంద్రబాబుపై, లోకేష్ పై ఇలాంటి అనేక తప్పుడు వార్తలు ప్రచారం చేసింది. తప్పుడు ప్రచారం చేస్తూ దొరికిపోయిన దొంగలు వైసీపీ పేటిఎం బ్యాచ్. నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం, జక్కసానిపల్లి గ్రామ ఎస్సీలతో లోకేష ముఖాముఖి లో ఏమీ తప్పు మాట్లాడలేదు. ఆ సమయంలో అంకులప్ప అనే దళితుడు అంబేద్కర్ విదేశీ విద్యపై అడిగిన ప్రశ్నకు లోకేష్ చెప్పిన సమాధానాన్ని వక్రీకరిస్తూ సాక్షి, పేటిఎం బ్యాచ్ దుష్ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు పెట్టిన అంబేడ్కర్ విదేశీ విద్యను జగన్ రెడ్డి తొలగించి తన పేరు పెట్టుకున్నారని మాత్రమే లోకేశ్ అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే డా. అంబేడ్కర్ పేరును విదేశీ విద్యకు పునరుద్ధరిస్తామని లోకేష్ చెప్పారు. జగన్ రెడ్డి విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరును తొలగించినప్పుడు లోకేష్ స్వయంగా మంగళగిరిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పేరును పునరుద్ధరించాలని పోరాటం చేశారు.పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం కంటే సాక్షి మీడియా నుంచే వచ్చే కాలుష్యంతోనే ప్రజలకు ఎక్కువ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. వైసీపీ పేటీయం బ్యాచ్ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా టీడీపీ నుంచి దళితుల్ని విడదీయలేరని టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల కోసం త్రిసభ్య కమిటీ

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ప్రపంచ వ్యాప్తంగా 100 ప్రాంతాల్లో నిర్వహించేందుకు త్రిసభ్య కమిటీని నియమించినట్లు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో టిడి జనార్ధన్, వీ అశోక్ బాబు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సభ్యులుగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి తీరాలి. ఆవిధంగా పార్టీని మరింత బలోపేతం చేయాలి. వైసీపీ నాయకులు చెప్పిన ప్రలోభాలకు లొంగిపోకుండా ఆలోచించి ఓటు వేయాలి

- కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే



# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



శృంగవరపుకోట మండలం, సంతగౌరమ్మ పేట గ్రామంలోని శనివారము ఉదయం భారీ అగ్ని ప్రమాదము జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జి కోళ్ల లలితకుమారి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ వెంటనే సంతగౌరమ్మ పేట గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించడం జరిగింది. అనంతరం ప్రమాదానికి గల కారణం భాదితులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం. అదేవిధంగా ప్రభుత్వము మరియు సంబంధిత అధికారులు వెంటనే భాదిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక మహిళ టిఫిన్ దుకాణంలో గ్యాస్ సిలిండర్ నుండి వలన ఒక్కసారిగా మంటలు చెలరేగి పక్క పక్కనే ఉన్న షాప్ లు అన్నీ పూర్తిగా కాలి బూడిడపాలయ్యాయి. చాలా వరకూ ఆస్తి నష్టం వాటిల్లిందని భాదితులు వాపోతున్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగాడ సత్యం మాస్టర్, గోగాడ అప్పల సత్యం అధ్వర్యంలో కోళ్ల లలిత కుమారి గారు తక్షణ పరిహారము కింద అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇంకా ఎవ్వరైనా బాధితులకు ఆర్థిక సహాయం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంతగౌరమ్మ పేట గోగాడ సత్యం మాస్టర్, గోగాడ అప్పల సత్యం, రాష్ట్ర ఐటీడిపి కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గం ఐటీడిపి ఇన్చార్జి అనకాపల్లి చెళ్లయ్య, శృంగవరపుకోట తెలుగు యువత ఉపాధ్యక్షులు కిలావర్తి ముత్యాలనాయుడు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెడగాడ రాజు, అక్కిరెడ్డి వేంకటరమణ, టీడీపీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇసకలపాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి




భీమిలి నియోజకవర్గ పరిధి పద్మనాభం మండలం ఇసకలపాలెం లో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న భీమిలి నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ కోరాడ రాజబాబు గారు ఈరోజు భీమిలి నియోజకవర్గ పరిధి పద్మనాభం మండలం ఇసకలపాలెం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు గారు ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొని వాటిని రాసుకొని వారి సమస్యల పై భరోసా కల్పించడానికి రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను చర్చించి వాటిని ఏరకంగా పరిష్కరిస్తామో ప్రజలకు వివరించి గ్రామ స్థాయి నుండి మ్యానిఫెస్టో రూపకల్పన జరుగుతుందని మన సమస్యలు మనమే తీర్చుకునే విధంగా కింద స్థాయి నుండి పరిపాలన సాగిద్దామని తెలియజేస్తూ, ఈ సైకో వై ఎస్ ఆర్ సి పి పాలన 12 నెలల్లో ముగుస్తుంది, ఆ పై వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత మన అందరిపై ఉందని ప్రజలు అభద్రతాభావం నుండి బయటపడాలన్నా నిత్యావసర ధరలు తగ్గాలన్న ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసే ఈ వైసిపి ప్రభుత్వ పాలన నుండి విముక్తి చెందాలన్నా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి నారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేసుకునే అవసరం మన రాష్ట్రానికి ఉందని తెలియజేయడం జరిగింది మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్లే దానికి నిదర్శనం అని మార్పుకు నాంది పలికాయని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ రావు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి పద్మనాభం మండల ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మి ఎర్రి నాయుడు నియోజకవర్గ వాణిజ్య విభాగ కార్యనిర్వ కార్యదర్శి కంటుబోతు ఎర్రి నాయుడు సిర్లపాలెం సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు ఆవాల గంగరాజు మాజీ ఎక్స్ సర్పంచ్ అప్పలనాయుడు గద్ద పేట ఎక్స్ సర్పంచ్ గద్ద ప్రసాద్ బసవ శ్రీను కెల్లా సురేష్ లింగన్నపేట పైల శీను నరసాపురం ఎక్స్ ఎం పి టి సి రేవల్ల సన్యాసిరావు యడ్ల సూర్యరావు తాళ వలస కిషోర్ ఇసుకల పాలెం గ్రామ నాయకులు కంటుబోతు గౌరినాయుడు,బోని రమణ,వాజగాని చిన్నయ్య,జనార్ధన్ ,రామినేని అప్పలరాజు, తదితరలు పాల్గొనడం జరిగింది.



# గులివిందాడ గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

కొత్తవలస మండలం, గులివిందాడ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జి కోళ్ల లలితకుమారి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ మండల నాయుకులు పాల్గొని, మహిళలు హారతులిస్తూ భ్రమరథం పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఇంటింటా ప్రచారం చేస్తూ టీడీపీ కార్యకర్తలు, అభిమానులు నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమము లో భాగంగా గులివిందాడ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గారు సీఎం అయ్యేవరకు ప్రతీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి తీరాలని, ఆవిధంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని రచ్చబండ కార్యక్రమం నుండి పిలుపునిచ్చారు. వైసీపీ నాయకులు చెప్పిన ప్రలోభాలకు లొంగిపోకుండా ఆలోచించి ఓటు వేయాలని కోళ్ల లలిత కుమారి ప్రజలకు సూచించారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ సైతం వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేసిందని తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు, నారా చంద్రబాబు నాయుడు గారు ఇరువురు కూడా దళిత పక్షపాతిగా నిలిచి, అనేక సంక్షేమ పథకాలను అందించారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా దళితుల అభ్యుదయున్నత కోసం కృషి చేస్తుందని ఆమె అన్నారు.

# పెదలంకలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



కాజులూరు మండలం పెదలంక గ్రామంలో నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం గారి ఆదేశాలమేరకు ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమం గ్రామపార్టీ నాయకులు జిల్లెళ్ళ వెంకన్న గారి ఆధ్వర్యంలో జరిగింది. ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ ఛార్జ్ వనుం వీరబ్రహ్మం, పోతుల మాధవ, పేపకాయల నారాయణరావు(బాబ్జీ), పెంకే నాగేశ్వరరావు , మోర్త ఏడుకొండలు, కాశి శ్రీనివాసరావు మోర్త బాబ్జి, కాశీ వీరభద్రం, ఆరాళ్ళ శ్రీను, ఎండపల్లి శ్రీను, కొట్నరాళ నటరాజ్, మోర్త సూరిబాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కంచరపాలెం మెయిన్ రోడ్ లో రాజా రెడ్డి అధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు. ఈ కార్యక్రమంలో 56వ వార్డు కార్పొరేటర్ రాజశేఖర్, ఎలమంచిలి ఈశ్వరి, 57 వ వార్డు అధ్యక్షులు పెంటకోట అజయ్, 54వ వార్డు అధ్యక్షులు కార్తీక్ వార్డు నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ పేటీయం బ్యాచ్ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా టీడీపీ నుంచి దళు తుల్ని విడదీయడం జగన్ తరం కాదు అనే విషయం తెలుసుకుంటే మంచిది. లోకేష్‌పై తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సిగ్గుచేటు..

- జవహర్, మాజీ మంత్రి

## టీడీపీ నుంచి దళుతుల్ని విడదీయడం జగన్ తరం కాదు

**- మాజీ మంత్రి కే.ఎస్ జవహర్**



పేటీయం బ్యాచ్ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా పాదయాత్రలో అంబేద్కర్ విదేశీ విద్యపై అడిగిన ప్రశ్నకు లోకేష్ చెప్పిన సమాధానాన్ని వక్రీకరిస్తూ సాక్షి. పేటీఎం బ్యాచ్ దుష్ప్రచారం చేయడాన్ని మాజీ మంత్రి కే.ఎస్ జవహర్ మండిపడ్డారు. గతంలోనూ చంద్రబాబుపై. లోకేష్ పై ఇలాంటి అనేక తప్పుడు వార్తలు ప్రచారం చేసి అడ్డంగా దొరికిపోయారని అయినా బుద్ధి మార్చుకోని వైసీపీ పేటీఎం బ్యాచ్ అడ్డగోలు ఎడిటింగ్ తో మార్ఫింగ్ వీడియోలు చేయడం సిగ్గుచేట న్నారు. గతంలో నారా వారి రక్త చరిత్ర, పింక్ డైమండ్ అంటూ తప్పుడు ప్రచారం చేసి అడ్డంగా దొరికిపోయారు. వైసీపీ పేటీయం బ్యాచ్ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా టీడీపీ నుంచి దళుతుల్ని విడదీయడం జగన్ తరం కాదు అనే విషయం తెలుసుకుంటే మంచిదన్నారు.

## ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**మైలవరం లో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం...**

మైలవరం నియోజకవర్గం,కొండపల్లి లో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని) ప్రారంభించారు. బొమ్మసాని సుబ్బారావు ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గంలోని 6వేల ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని నాని గారు మాట్లాడుతూ.. ముస్లిం సమాజంలో పేద ముస్లిం కుటుంబాల్లో కూడా ధనికులతో సమానంగా రంజాన్ జరుపు కోవాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు నాయుడు తలపెట్టిన కార్యక్రమం రంజాన్ తోఫా. ఇటు వంటి కార్యక్రమాన్ని తలపెట్టిన బొమ్మసాని సుబ్బారావు కి అభినందనలు...

**నేడు కొండపల్లి,రేపు ఇబ్రహీంపట్నం,ఎల్లుండి**

మా తాతల కాలం నుండి ముస్లింలతో మాకు సత్సంబంధాలు ఉన్నాయి.మన తోటి పేద వారి బాధని గ్రహించడానికే రంజాన్ సమయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు మంచినీటిని కూడా తీసుకోకుండా ఉపవాసం చేయడంలోనే ఆంతర్యం తోటి వారికి సాయం చేయడమే రంజాన్ పర్వదిన కార్యక్రమాల్లోని ఆంతర్యం. రాజకీయాలు మాట్లాడను.మన రాష్ట్రం బావుండాలి.మన దేశం బావుండాలని ప్రార్థన చేద్దాం. అది జరగాలంటే మనందరం ఏంచేయాలో చేస్తే గానీ మన బ్రతుకులు మారవు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం మహిళలు . మైనార్టీ నాయకులు.మైలవరం నియోజకవర్గ సీనియర్ నాయకులు కాజ.రాజకుమార్, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు అమ్మాజీ, భూలక్ష్మి , అరుణ,కరిమికొండ బాలాజీ, ఖుస్టర్, వెంకట్రావు, బాడిస కోటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉప్పలగుప్తం మండలంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' రచ్చబండ కార్యక్రమాలు



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం ఉప్పలగుప్తం మండలంలో, మండల పార్టీ అధ్యక్షులు అరిగేలా నానాజీ ఆధ్వర్యంలో విలసవిల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు నందుల సత్తిరాజు అధ్యక్షతన జరిగిన 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో ఆనంద రావు మాట్లాడుతు గ్రామంలో ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, దౌర్జన్యల పైన పెంచిన ధరలు, ఇసుక దందా పైన ప్రజలకు వివరించి టిడిపి అధికారంలోకి రాగానే ధరలాన్ని తగ్గుతాయి అని రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని వివరించారు. సభ్యత్వం నమోదు త్వరగా పూర్తి చేయాలనీ పార్టీ ఏర్పాటు చేసిన క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు పార్టీ ని బలోపేతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, క్లస్టర్ ఇంచార్జ్ దేశంశెట్టి లక్ష్మి నారాయణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్ళరేవు మండలం ఇంజరం గ్రామంలో ఇదే కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, తెదేపానాయకులు, కార్యకర్తలు అభిమానులు.

## సాధారణ ఎన్నికల్లో టిడిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలి: ముద్దరబోయిన





మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా.చంద్రబాబు నాయుడు పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టిన తీరు జగన్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఏ విధంగా వైఫల్యం చెల్లిందో అద్దం పట్టిందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన.వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సందర్భంగా నూజివీడు నియోజకవర్గానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కార్యక్రమానికి రైతులు బ్రహ్మ రథం పట్టారన్నారు. జగన్ ప్రభుత్వంలో రైతాంగం అనేక ఇబ్బందులకు గురయ్యారని కనీసం గత ప్రభుత్వాలు ఇచ్చిన సబ్సిడీలను సైతం ఇవ్వకుండా ధాన్యం కొనుగోలు బిల్లులు చెల్లించకుండా జగన్ రెడ్డి రైతులను ఇబ్బందులు పాలు చేయడం తోనే ట్రాక్టర్లతో రైతాంగం స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారన్నారు.ఈ సందర్భంగా ర్యాలీకి తరలివచ్చిన నూజివీడు నియోజవర్గంలోని వివిధ గ్రామాల రైతులకు, తేదేపా నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు, అంతేగాక వివిధ ప్రాంతాల నుంచి భారీగా బైక్ ర్యాలీ నిర్వహించిన యువత, కార్మిక రైతు కూలీ సోదరులు పలికిన ఆహ్వానం అభినందనీయం అన్నారు. వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే టీడీపీ లక్ష్యం అన్నారు. ఇదే సంకల్పంతో వచ్చే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అద్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి గారు, నూజివీడు మండల పార్టీ అద్యక్షులు ముసునూరు రాజా గారు,మండల క్లస్టర్ ఇంచార్జ్ యనమదల సత్యనారయణ (నాని) గారు, సర్పంచ్ నాగా ముసలయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



చంద్రబాబు గురించి మాట్లాడటానికి పేర్ని నాని, కొడాలి నాని కి ఏమి అర్హత ఉంది. దుర్మార్గుడైన ముఖ్యమంత్రి చేస్తున్న అరాచకాల గురించి మాట్లాడితే మీరు సమర్థిస్తారా?

- కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి

# పల్నాడు జిల్లాలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆత్మీయ సమావేశాలు



పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి నియోజకవర్గంలోని కట్టావారిపాలెం , కంటిపుడి.

నందిగామ ,లక్ష్మీపురం ,ఫణిదం, బట్లూరు, గుజ్జర్లపూడి ,గోరంట్ల ,కట్టమూరు ,దీపాల దిన్నె పాలెం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతోటి ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆళ్ల సాంబయ్య, మొక్కపాటి రామచంద్రయ్య, అబ్బూరు రమేష్, మాజీ మండల అధ్యక్షులు కోమటినేని శ్రీనివాసరావు, రాజుపాలెం మాజీ మండల అధ్యక్షులు అంచుల నరసింహారావు, రాజుపాలెం మాజీ ఎంపీపీ నర్రా బాబురావు, కోట నెమలిపురి వెంకటరామయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల సత్యం కుటుంబానికి కేశినేని నాని పరామర్శ



తిరువూరు నియోజకవర్గం కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ ఎంపీటీసీ సభ్యులు,(ఎంపీటీసీ సత్యం) ఇటీవల మరణించగా, సత్యంకుటుంబ సభ్యులను పరామర్శించింది, సత్యం చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఎంపీ కేశినేని నాని ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో అండగా ఉన్న సత్యం మరణం పార్టీ కి తీరని లోటు అనీ. సత్యం కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి దేవదత్, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాసు, ఏ కొండూరు మండల అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి,ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాకు నమ్మకం లేదు జగన్ అంటూ నిరసన..



రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జాబ్ క్యాలెండర్లు మెగా డీఎస్సీలంటూ యువత నిరుద్యోగులను మోసం చేసిన ముఖ్యమంత్రి కపట వైఖరిని నిరసిస్తూ " మాకు నమ్మకం లేదు జగన్ - పేరుతో జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అధ్వర్యంలో 52వ డివైజెన్ టిడిపి అధ్యక్షులు మర్రిపాటి శ్రీనివాస్, టీడీపి రాష్ట్ర కార్యదర్శి మానుకొండ శివప్రసాద్,ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు సుశీల్ రావు, ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్,గుడిమెట్ల దయరత్నం,కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రమణ,ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు,గుంటూరు జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్,ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు,తెలుగుయువత గుంటూరు తూర్పు ఉపాధ్యక్షులు ఉప్పుటూరి వెంకటేష్,గుంటూరు తూర్పు పశ్చిమ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదాం,యాకోబు, ఇత్తడి పున్నారావు,మచ్చ దేవా,సుభాని తథితరులతో కలిసి పలు గృహాలకు ,వాహనాలకు యజమానులు ఇష్టపూర్వకంగా స్టికర్లు అతికించారు.

# చదలవాడ అరవింద బాబు జన్మదిన వేడుకలు



నరసరావుపేట టీడీపీ కార్యాలయం ఎదుట నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పల్నాటి టైగర్ చదలవాడ అరవింద బాబు జన్మదిన వేడుకలను కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.భారీ కేక్ కటింగ్,గజమాలతో సత్కరించి బాణాసంచా కాల్చి తమ అభిమాన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వాటికి పరిష్కార మార్గం చూపించిన టీడీపీ జాతీయ కోశాధికారి, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).



## దళిత వ్యతిరేకి జగన్

నారా లోకేష్‌పై తప్పుడు కథనాలు రాస్తున్న సాక్షి పేపర్ రాతలను ఖండిస్తూ తిరువూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యాల యము నందు పత్రికా సమావేశం జరిగినది. తిరువూరు నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శావల దేవదత్ మాట్లాడు తూ అబద్ధాల పునాదులపై నిర్మించబడ్డ సాక్షి పేపర్లో తప్పుడు రాతలు రాసి తెలుగుదేశం పార్టీని నాయకులను ఇబ్బంది పెట్టాలని చూస్తే కుదరదని వీటిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## లోకేష్‌పై తప్పుడు కథనాలపై ఫిర్యాదు



జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా సాక్షి పేపర్ తప్పుడు కథనాలపై రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్ ఆధ్వర్యంలో అరండల్ పేట పోలీస్ స్టేషన్ గుంటూరు నందు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా ఎస్సీలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా లోకేష్. జగన్ రెడ్డి దళితులకు చేసిందేమీ లేదు పీకిందేం లేదు పొడిచింది ఏం లేదని అన్న మాటను వక్రీకరించి దళితులు పీకిందేమీ లేదు పొడిచింది ఏమీ లేదు అనే అర్థం వచ్చేలా గా వీడియోలను మార్ఫింగ్ చేసి తప్పుడు కథనాలు సృష్టించి ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు.





రాజధాని అమరావతిలో అప్పటి నిర్మాణాల ముందు సెల్ఫీ దిగిన మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/

వెలుగొండ ప్రాజెక్టు పూర్తికి పోరాటం చేయడం, వెనుకబడిన ఈ ప్రాంతానికి మార్కాపురం జిల్లా సాధన కొరకు గతంలోనే 65 రోజులు పాటు రిలే నిరాహార దీక్షలు చేశారు. ఇప్పుడు మండుటెండలను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేయటం ఎంతో విశేషం.

- గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే



# కందుల ప్రజా చైతన్య పాదయాత్ర ముగింపు ర్యాలీకి విశేష స్పందన



మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గారు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి మరియు మార్కాపురం జిల్లా సాధన కొరకు చేపట్టిన పాదయాత్ర 21 రోజుల్లో కొనకనమిట్ల మండలం తర్లపాడు మండలం మార్కాపురం మండలం మీదుగా చివరి రోజు మార్కాపురం పట్టణంలోని నాయుడు బజార్లో బహిరంగ సభ తో ముగిసింది. చివరి రోజు సాయంత్రం మార్కాపురం పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ చేరుకున్న పాదయాత్రికుడు కందుల నారాయణ రెడ్డికి సంఘీభావం ప్రకటించడానికి వేల సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. చివరి రోజు సంఘీభావం ప్రకటించడానికి అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ , ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దలు ఆనం వెంకటరమణారెడ్డి, నెల్లూరు తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు నాయుడు బజార్లో ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభ మీద పాదయాత్ర ముగింపు సభలో ప్రసంగించారు. కందుల నారాయణ రెడ్డి గారు చేపట్టిన పాదయాత్ర ఈ ప్రాంత ప్రజా సమస్యల మీదే చేయడం జరిగిందని ఊరూరా ప్రజలు స్వాగతం పలికారని వెలుగొండ ప్రాజెక్టు అంటే ఇప్పుడు కందుల నారాయణ రెడ్డి గారే గుర్తొస్తున్నారని కారణం గతంలో తన పోరాటాల ద్వారా ప్రాజెక్టు రెండవ టన్నెల్ సాధించటం ఇప్పుడు వెలుగొండ ప్రాజెక్టు పూర్తికి పోరాటం చేయడం , వెనుకబడిన ఈ ప్రాంతానికి మార్కాపురం జిల్లా సాధన కొరకు గతంలోనే 65 రోజులు పాటు రిలే నిరాహార దీక్షలు చేశారని ఇప్పుడు మండుటెండలను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేయడం ఈ ప్రాంత సమస్యలపై నారాయణ రెడ్డి గారికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని వక్తలు కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల్లో ఉండే నారాయణ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



## ప్రసన్న కుమార్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలు గమనిస్తున్నారు

కోవూరు నియోజకవర్గ పరిధిలోని మాఫియాల గురించి అడుగుతుంటే సమాధానం లేదని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు గారినీ తిట్టి ప్రజల ఆలోచనా విధానాన్ని మార్చాలని చూస్తున్నాడు ప్రసన్న. రాజకీయ భిక్ష పెట్టిన టిడిపి ని విమర్శించడం అంటే ప్రసన్న రాజకీయ వ్యభిచారాన్ని నిరూపణ చేస్తుంది. తండ్రి రాజశేఖర్ ఫోటో పెట్టుకుని గెలిచిన జగన్ నేడు స్టిక్కర్ మీద తండ్రి ఫోటో ఎందుకు పెట్టలేదని అడిగే దమ్ము ప్రసన్నకు ఉందా? నైతికత గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రసన్నకు ఎక్కడది అని ప్రశ్నించారు.



గూడూరు 2వ పట్టణం 26వ వార్డు నందు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న పాశం సునీల్ కుమార్.

## చంద్రబాబు పర్యటనకు భద్రత కల్పించాలని వినతి

ఈ నెల 19, 20, 21 న చంద్రబాబు జిల్లా పర్యటన. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు, మార్కాపురం, వై.పాలెం లో చంద్రబాబు పర్యటన నేపథ్యంలో భద్రత కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీలకు నూకసాని బాలాజీ వివరాలు అందించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం లో భాగంగా ఈ నెల 19, 20, 21 న గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం లలో మూడు రోజుల పాటు పర్యటిస్తారని, అందుకు అవసరమైన అనుమతులు, భద్రత చర్యలు తీసుకోవాలని, మైక్ పర్మిషన్, సౌండ్ సిస్టం అనుమతులను కల్పించాలని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ శ్రీమతి మల్లికా గార్గ్ గారికి టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్ని వివరాలతో కూడిన వినతిపత్రాలను వారికి విడివిడిగా అందజేశారు. జడ్ ప్లస్ భద్రత కలిగివున్న చంద్రబాబు నాయుడి పర్యటన లో తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని నూకసాని బాలాజీ గారు జిల్లా కలెక్టర్, ఎస్పీ గారికి తెలియజేసారు.



## పొగాకు వేలం కేంద్రం సందర్శన



కలిగిరి లోని పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన ఉదయగిరి మాజీ శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు రైతుల్ని కలిసి పొగాకు రేట్ల విషయాలు దిగుబడులు ఏ విధంగా వచ్చాయి వేలంకేంద్రంలో రేట్లు ఏ విధంగా పడుతున్నాయి అనే విషయమై రైతులతో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడమని పొగాకు వేలంకేంద్రం అధికారులతోటి కంపెనీ బయ్యర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ బొల్లినేని వెంకట రామారావు వెంట కలిగిరి మండలం రైతులు పాల్గొన్నారు.

# ఆంధ్రను గంజాయి రాష్ట్రంగా మార్చిన ఘనత జగన్‌దే: కేశినేని



దేశంలోనే అత్యధిక ధనవంతుడైన ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహనరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యంత పేద రాష్ట్రంగా మార్చిన ఘనత జగన్ కే తగ్గుతుంది. ప్రశ్నిస్తే దాడులు ఆంధ్ర రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చిన ఘనత కూడా ఈ వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుంది. స్థానిక ఎమ్మెల్యే రక్షణ నిధి తిరువూరు నియోజవర్గానికి చేసింది ఏమీ లేదని జగన్ తిరువూరు వచ్చి 2019 ఎలక్షన్ ముందు జగన్ ఏ వాగ్దానాలు చేసాడో, తిరువూరు కి ఏ హామీలయితే ఇచ్చాడో మరల వాటిని మొన్న జరిగిన సభలో చదివి వినిపించాడు. రక్షణ నిధి నన్ను అడిగితే తన ఎంపీ నిధుల నుండి తిరువూరు నియోజకవర్గానికి కావలసిన 4కోట్ల 90 లక్షలు నిధులు మంజూరు చేసేవాడిని. జగన్ అసమర్థత పాలన వలన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని అమరావతిని నాశనం చేయటానికి జగన్ కంకణం కట్టుకున్నాడని వచ్చేది చంద్రబాబు ప్రభుత్వం అని, రాష్ట్రాన్ని, తిరువూరుని అభివృద్ధి చేసి చూపిస్తాం. తన ఎంపీ నిధుల ద్వారా తిరువూరు నియోజకవర్గంలో అనేక గ్రామాలకు మంచినీటి సరఫరా కోసం వాటర్ ట్యాంకులు, కిడ్నీ బాధితుల కోసం కూడా నిధులు విడుదల చేశానని రక్షణ నిధి కి గుర్తు చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన ,మొక్కజొన్న ,మామిడి,మిర్చి రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి. అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన మొక్కజొన్న రైతుల నుండి మొక్కజొన్నని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## రాయలసీమ



ఒక్కఛాన్స్ పేరుతో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ప్రజలను నిండా ముంచింది. సీసీ రోడ్లు ధ్వంసం కావడంతో వర్షం పడితే రాకపోకలు కష్టంగా వున్నాయి.
- దొమ్మాలపాటి రమేష్, మదనపల్లి మాజీ ఎమ్మెల్యే

# ఒంటిమిట్టలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుక్రవారం నాడు ఒంటిమిట్ట టౌన్ లోని శ్రీ సాయి భారతి హైస్కూల్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్, బత్యాల చంగల్ రాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులు భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి వారి పవిత్రతను చాటుకోవడం గొప్ప విషయమని అన్నారు. అలాగే మా ఆహ్వానాన్ని మన్నించి ఇఫ్తార్ విందుకు హాజరైన ప్రతి ముస్లిం సోదర సోదరీమణులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదర సోదరీమణులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## పెన్నా నది ఇసుక క్వారీ లో అనుమతులకు మించి అక్రమార్కులు ఇసుక తవ్వకాలు

ఖాజీపేట మండలం చెన్నముక్కపల్లె పెన్నా నది ఇసుక క్వారీలో అనుమతులకు మించి అక్రమార్కులు ఇసుక తవ్వేస్తున్నారని టీటీడి మాజి ఛైర్మన్, మైదుకూరు టీడీపి ఇన్చార్జ్ సుధాకర్ యాదవ్ మండిపడ్డారు. అధికారులు అనుమతులు ఒక చోట తవ్వేది మరో చోట...మీటరు లోతు తవ్వకానికి మైనింగ్ అనుమతులు ఇస్తే అక్రమార్కులు ఐదు నుంచి ఆరు మీటర్లు తవ్వేస్తున్నారు ...మైనింగ్ ,రెవిన్యూ ,పోలీస్ అధికారులు అధికార పార్టీ కనుసన్నలలో నడుస్తున్నారు... పెద్దపెద్ద గుంతలు తవ్వడం వలన మరో చెయ్యేరు లాగా చెన్నముక్కపల్లె అవుతుంది. 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన తాగునీటి పథకం పైపులను సైతం తొలగించి ఇసుకను తవ్వేస్తున్నారు...తక్షణమే అధికారులు స్పందించి తవ్వకాలను నిలిపివేయకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి అవినీతికి అడ్డుకట్ట వేశాను ...మైదుకూరు నియోజకవర్గం లోని అనేక వైసీపీ అక్రమాలను న్యాయస్థానం ద్వారా స్టేట్ తీసుకొని వచ్చామని అన్నారు.



## ఊలపాడు పంచాయతీలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి '



మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలం ఊలపాడు పంచాయతీలో గ్రామాల నందు మదనపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటూ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.

## ప్రొద్దుటూరు రాజుపాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీపి ఇంచార్జ్ డా. జి. వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న రాజుపాలెం ఇంచార్జ్ కిరణ్ కుమార్ రెడ్డి.

## అన్యాయంగా కూల్చివేత..



వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్క సమస్యపై పోరాడుతున్న సందర్భముగా అండగా నిలబడిన కారణంగా వీఎస్ అమీర్ బాబు గొంతు నొక్కాలి అని చెప్పి చూస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వం వివిఎస్ అమీర్ బాబుని ఏమి చేయలేక ఆయనను ఎదుర్కోలేక ఆయనకు సంబంధించిన కడప నగరంలోని రహమ్మతీయ కళ్యాణ మండపంకు సంబంధించిన స్థలంకు హైకోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ కాపీ ఉండగా కళ్యాణ మండపం వెనుక భాగంలో ఉన్న ప్రహరీ గోడను ఆ కాలనీ వాసులకు నిరుపేదల పిల్లల కోసం వి ఎస్ అమీర్ బాబు తన తండ్రి జ్ఞాపకార్థం కొరకు నిర్మించాలని అనుకున్నా పాఠశాల భవనాన్ని కూడా అతి దారుణంగా అన్యాయం గా అక్రమంగా జెసిపి తెచ్చి పగలగొట్టడం జరిగినదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తిరుపతి నియోజకవర్గ ఇన్ఛార్జి మన్నూరు సుగుణమ్మ, మాజీ మంత్రి పరసా రత్నం, పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ తదితరులు.



సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్. హెలెన్ హేమలత నారాయనవణం మండలం క్లస్టర్ ఇంచార్జీ పి.గిరిబాబు ఆదేశాల మేరకు యూనిట్ ఇంచార్జీ బాల సుబ్రహ్మణ్యం, పాలమంగళం దక్షిణం పార్టీ అధ్యక్షులు బి యం నరేష్ సూచనానుసారం 'ఇదేమి కర్మ - రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా 160 బూత్ ఇంచార్జీ రాజా, 161 బూత్ ఇంచార్జీ మునిరత్నం, సాల్మన్,మహేష్,అజయ్,వంశీ,జయసూర్య,స్టీఫన్ తదితరులు ప్రతి ఇంటికి తిరిగి హౌస్ మేపింగ్, ఓటర్ వెరిఫికేషన్ వేశారు.



కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామం నందు గల వినాయక పురం గిరిజన కాలనీ లో ప్రమాధవశత్తు 5 పూరిల్లు అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా దహనం అయిన ప్రదేశాన్ని పరిశీలించి ఆ కుటుంబాలను పరామర్శించిన కోవూరు నియోజకవర్గం ఇంచార్జి పోలం రెడ్డి దినేష్ రెడ్డి. ఆ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ తరఫున బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు,ఆర్థిక సహాయం చేయడం జరిగింది

# వెలుగు చూస్తున్న నిజాలు

గత ఎన్నికలకు ముందు రచ్చ చేసి ప్రజల సానుభూతి పొందడానికి ప్రచారాస్త్రంగా వాడుకోవడానికి వైసిపి ఆడిన కోడి కత్తి డ్రామా అప్పట్లో కొద్దిగా రక్తి కట్టింది గాని, నిజాలు నిలకడగా తెలుస్తాయన్న చందంగా ఈ డ్రామాలో అసలు కుట్ర కోనమే లేదని, ఇతర వ్యక్తులకు లేదా పార్టీలకు సంబంధం లేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) స్పష్టం చేయడంతో అది డ్రామా యే కాదు అంత బూటకమని తేలిపోయింది. దీనితో వైసీపీ గొంతులో వెలక్కాయ పడ్డటయింది. ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలో తెలీక ఆ పార్టీ సతమతమవుతున్నదన్న విషయం మాత్రం వాస్తవం. అయితే అబద్ధాలు చెప్పడమే అలవాటుగా మార్చుకున్న జగన్ కు ఇదేం పెద్ద విషయంగా కనిపించకపోవచ్చు గాని ఈ డ్రామా బూటకమని వెల్లడి కావడంతో జనం దృష్టిలో ఆ పార్టీ పట్ల చులకన భావం ఏర్పడడం మాత్రం ఖాయం. మరో ఆరేడు నెలల్లో ఎన్నికల్లో ఉన్నాయనగా 2018 అక్టోబర్ 25వ తేదీన విశాఖపట్నం విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్ పై కోడి కత్తి దాడి జరిగింది. ఆ సంఘటన జరిగిన కొన్ని గంటల్లోనే జగన్ ను చంపేందుకు కుట్ర జరిగిందని, తెలుగుదేశం పార్టీ దాడి చేయించిందని వైసిపి నేతలు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు అసలు వాస్తవం ఎలా ఉన్నా ఎన్నికల్లో ప్రజల సానుభూతి పొందటానికి వైసిపి దీనిని వాడుకొని అధికారంలోకి రావడానికి కొంతమేర ఉపయోగపడింది. అయితే తర్వాత ఆ డ్రామా సంగతి మాత్రం మర్చిపోయారు నాలుగేళ్ల తర్వాత వైసిపి వైసిపి ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని జాతీయ దర్యాప్తు సంస్థ తేటతెల్లం చేయడంతో నిజాలు ఏమిటో పూర్తిగా నిజం ఏమిటో ప్రజలకు పూర్తిగా తెలిసిపోయింది. ఈ కేసులోనే కుట్ర కోణాన్ని వెలిగి తీసేలా దర్యాప్తు చేయాలంటూ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ కు అసలు విచారణ అర్హత లేదని, దీనిని కొట్టేయాలని ఎన్ఐఏ కౌంటర్ దాఖలు చేసింది. ఇదో పెద్ద డ్రామా అని, ఇప్పటికే విచారణ ప్రారంభమైనందున మళ్లీ దర్యాప్తు అవసరం లేదని ఆ సంస్థ తేల్చి చెప్పడమే కాదు కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేశామని, ఈ కేసులో నిందితుడు శ్రీను అసలు టీడీపీ సానుభూతిపరుడే కాదని ఎన్ ఐ ఏ కుండలు బద్దలు కొట్టడంతో వైసిపి పరిస్థితి కుడుతిలో పడ్డ ఎలుకల మారింది. ఈ కేసులో నిందితుడైన జనుపల్లి శ్రీనివాస్ పై ముమ్మడివరం పోలీస్ స్టేషన్ లో ఒక్క కేసు మాత్రం నమోదయిందని, అంతకుమించి అతని నేర చరిత్ర ఏమీ లేదంటూ ఎన్ఐఏ నిగ్గు తేల్చింది. 2019 ఎన్నికల్లో విజయం సాధించేందుకు వైసీపీ చేయని కుట్ర అంటూ లేదు. ల ఒక్క ఛాన్స్ ఇవ్వండి చాలు ఆంధ్రప్రదేశ్ ను అద్భుతంగా మార్చేస్తానంటూ ప్రజలను కాళ్ళ వేళ్ళబడి బ్రతిమిలాడుకొని, నోటికి వచ్చిన హామీలన్నీ ఇచ్చేసి జగన్ ఎన్నికల్లో గెలుపు సాధించారు. ఆయన తల్లి విజయలక్ష్మి అయితే తండ్రి లేని కొడుకు జాలి చూపండి అంటూ ప్రతి సభలో కన్నీరు మున్నీరయితే స హృదయులైన ఆంధ్రప్రదేశ్ ఓటర్లు కరిగిపోయారు. 155 సీట్లతోఅధికారం అప్పగించారు. జగన్ అధికారం చేపట్టాక తన నిజస్వరూపం ఏమిటో ప్రజలకు చూపించటం మొదలు పెట్టారు. ఎన్నికల ప్రచార సమయంలో ఆయన చెప్పినవన్నీ అబద్ధాలేనని, చేయించిన వ్యవహారాలన్నీ డ్రా మాలని వెలుగులోకి వస్తున్నాయి. దీనితో ఓటమి భయం పట్టుకున్న జగన్ లోని సైకో మరింతగా రెచ్చిపోతున్నాడు. వాలంటీర్ల వ్యవస్థతో రాష్ట్ర ప్రజలందరిపై నిఘా బెట్టాడు. వచ్చేఎన్నికల్లో జగన్ కి ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని బెదిరిస్తున్నారు. వైసీపీ చేపట్టిన గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యేలను నిలదీసిన ప్రజలపై కక్ష కట్టీ వివిధ కారణాలు చెప్పి వారి పెన్షన్లు కట్ చేయించే కొత్త నాటకానికి తెరలేపారు. ఇంటింటి స్టిక్కర్లు అతికిస్తే ప్రజల మనసులలో నిత్యం ఉండిపోతానన్నా భ్రమలో జగన్ అన్నట్టు

# జగన్ రెడ్డి బతుకు అంతా డ్రామానే?

కోడికత్తి డ్రామా వెనుక వెలువడిన వాస్తావాలను బట్టి ఎవరు కపట దారులో.ఎవరు కుట్రలు చేస్తారో ప్రజలు అర్థం చేసుకోవాలి. జగన్ రెడ్డి నీచ రాజకీయాలకు ఇంతకన్నా నిదర్శనం ఏమి కావాలి.అధికారం కొరకు జగన్ కుట్రలు, కుతంత్రాలు, అబద్ధాలు లెక్కలేవు. జగన్ రెడ్డి బతుకు అంతా డ్రామానే. చావు రాజకీయాల్లో జగన్ బహు నేర్పరి. ఆనాడు రాజకీయంగా లబ్ధి పొందడం కోసం రాజశేఖర్ రెడ్డిని చంపించారని ప్రచారం చేసి ప్రజలను నమ్మించి రాజకీయ ప్రయోజనం పొందారు. రాజకీయ ప్రయోజనాల కోసం హెలికాప్టర్ ప్రమాదాన్ని కూడా కుట్రగా అభివర్ణించిన చరిత్ర జగన్ రెడ్డిదే. 2018 లో తనపై హత్యాయత్నం జరిగిందని ఎన్నికల ముందు గగ్గోలు పెట్టి నానా యాగీ చేసిన జగన్ ఇప్పుడు కోడి కత్తి శ్రీను తన వాంగ్మూలంలో చెప్పిన దానికి ఎం సమాధానం చెబుతారు?రాజకీయాల్లో లబ్ధి పొందేందుకు తనపైనే కోడి కత్తి గీయించుకొని హత్యాయత్నం అని గగ్గోలు పెట్టిన ఘనుడు జగన్ విశాఖ విమానాశ్రయంలో జగన్మోహన్ రెడ్డిని ఆయన అభిమాని ఒకరు కోడి కత్తి తో గుచ్చారు. దానికి చంద్రబాబే కుట్ర పన్ని జగన్ని చంపించడానికి ప్రయత్నించారని చేసిన నానా యాగీ దేశమంతా చూసింది. కోడి కత్తి కేసు విచారణలో రాష్ట్ర పోలీసులుపై నమ్మకం లేదని (ఎన్ఐఏ) తో దర్యాప్తు జరిపేలా కేంద్రం నుండి పర్మిషన్ తెచ్చారు. విచారణ చేసిన ఎన్ ఐ ఏ కూడా రాష్ట్ర పోలీసులు ఎం చెప్పారో అదే చెప్పింది. ఇప్పుడు జగన్ రెడ్డి ఆడిన కోడికత్తి డ్రామా వెనుక ఎటువంటి కుట్ర లేదని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తేల్చిచెప్పింది. ఈ విషయం నాలుగేళ్ల కిందటే ఎన్ఐఏ అధికారికంగా వెల్లడించింది. జగన్‌ను సీఎం చేసేందుకే తానూ ఈ పని చేసినట్లు కోడికత్తి శ్రీను స్పష్టంగా చెప్పారు. ఎన్ఐఏ చార్జిషీటుతోపాటు ఈ వాంగ్మూలాన్ని కూడా కోర్టుకు సమర్పించింది. జగన్‌కు నేను వీరాభిమానిని. జగన్ సీఎం కావాలని, ప్రజలందరికీ తెలిసేలా ఆయనపై దాడిచేస్తే సానుభూతి రూపంలో ఓట్లు వచ్చి ఆయన సీఎం అవుతారని, అందుకే నా అభిమాన నేత జగన్‌పై కోడికత్తితో దాడిచేశానని. జగన్ సార్‌ను చంపాలన్న ఉద్దేశం నాకు లేనే లేదని, అందుకే ప్రాణహాని కలగని విధంగా భుజంపై కోడి కత్తితో చిన్నగా పొడిచానని. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చూడాలనుకున్న నేతను నేనెందుకు చంపాలనుకుంటాను అని శ్రీను తన వాంగ్మూలంలో వెల్లడించారు. నా అభిమాన నాయుడుని చంపాలన్న ఉద్దేశమే లేదు. ఒకవేళ నిజంగా ఆయన్ను చంపాలనుకుంటే నేను పనిచేస్తోన్న రెస్టారెంట్‌లో మటన్ కొట్టే పెద్ద కత్తులున్నాయి. ఆ ఆలోచనే ఉంటే పెద్ద కత్తులను ఉపయోగించే వాడినని, రాష్ట్రానికి జగన్ రెడ్డిని సీఎంగా చూడాలనుకుంటున్న నేను ఎందుకు హత్య చేయాలనుకుంటాను అన్నాడు. కోడికత్తి శ్రీనుకు తెలుగుదేశం పార్టీతో సంబంధం లేదని జగన్‌పై దాడి వెనుక టీడీపీ కుట్ర లేనే లేదని తేలింది.ఇది అసలు కోడి కత్తి కథ అయితే ఇంకే ముంది నన్ను చంద్రబాబు నాయుడు చంపించాలని కుట్ర పన్నాడు అని నానా యాగీ చేసి 2019 ఎన్నికల్లో ఓట్లు జుర్రుకొన్నాడు జగన్ రెడ్డి. కోడి కత్తి డ్రామా లో ఆంధ్రాపోలీస్ లను అవమానించి అధికారంలోకి వచ్చి అదే పోలీస్ లతో అడుగులకు మడుగులు ఒత్తించు కొంటున్నారు. పైగా కోడి కత్తి గాయానికి వైద్యం చేసిన డాక్టర్ కి పదవి ఇచ్చారు జగన్ రెడ్డి. సొంత బాబాయి శవానికి కుట్లువేసి గుండె పోటుగా నమ్మించాలని చుసిన ఘనుడు జగన్. బాబాయి వివేకానందరెడ్డి దారుణ హత్యజరిగితే ఆ హత్యని ఉదయం సహజ మరణంగా ప్రచారం చేసిన జగన్ అండ్ కో మధ్యాన్నం ఒక్కసారిగా స్వరం మార్చి ఇంకేముంది చంద్రబాబే వివేకాను హత్య చేయించారని ప్రచారం చెయ్యడం తో పాటు. సొంత సాక్షి పేపర్ లో నారా సుర రక్త చరిత్ర అంటూ చంద్రబాబు చేతిలో కత్తి పెట్టి పెద్ద ఫొటో వేసి కథనం రాశారు. ప్రతిపక్షంలో ఉండగా వివేకా హత్య పై సీబీఐ తో విచారణ జరిపించాలని డిమాండ్ చేసి కోర్టును ఆశ్రయించిన జగన్ తానూ అధికారంలోకి వచ్చాక సీబీఐ విచారణ అవసరం లేదని కేస్ వాపస్ తీసుకొన్నారు. వివేకానంద రెడ్డి హత్య ద్వారా 2019 ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందారు. నాలుగేళ్లుగా వివేకా హత్య పై హంతకులను పెట్టుకోకుండా రక.రకాల డ్రామాలు ఆడుతున్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాశ్ రెడ్డిని రక్షించడానికి జగన్ చేసిన విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వివేకా హత్యలో అవినాశ్ రెడ్డి పాత్ర బహిరంగ రహస్యమే. ఆనాడు రాజకీయ కుట్రలో భాగంగా తిరుమలలో లేని పింక్ డైమండ్ సృష్టించి. దానిని దొంగిలించారని, అది చంద్రబాబు ఇంట్లో ఉందని రమణ దీక్షితులు, విజయసాయి రెడ్డి విష ప్రచారం చేశారు. గత ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డికి రాజకీయంగా లబ్ధి చేకూర్చడం కోసం శ్రీవారికి చెందిన పింక్ డైమండ్‌ను ఎవరో దొంగిలించారని తీవ్ర ఆరోపణ చేశారు. పింక్ కలర్‌లో డైమండ్ అనేది ప్రపంచంలోనే ఇంతవరకు ఎక్కడా లేదని మైనింగ్ రంగంలోని నిపుణులు వెల్లడించారు. పింక్ డైమండ్ సృష్టించి రాజకీయాల్లోకి మొదటిసారిగా వెంకటేశ్వరుడిని లాగిన ఘనుడు జగన్ రెడ్డి. దేశంలోనే ప్రముఖ విచారణ సంస్థ సిబిఐ విచారణ 11 చార్జి షీట్లు, ఈడీ 6 చార్జి షీట్లు వేసినా కేసులు ఒక్క అడుగు ముందుకు పోకుండా ఆపగలిగాడు.కండీషన్ బేల్‌పై ఉండి కూడా అన్నీ వ్యవస్థలతో ఆడుకొంటూ దర్యాప్తు ముందుకు పోకుండా ఏళ్ల కొద్ది ఆపడంతో పాటు, విలువలు, విశ్వసనీయత నా సొంతం అంటూనీతులు చెబుతున్నాడు. నాలుగేళ్లుగా విచారణకు కోర్టుకు హాజరు కాకుండా న్యాయ వ్యవస్థలను, న్యాయమూర్తులను మాయ చేస్తున్నాడు. అధికారం లోకి రావడానికి వేల అబద్ధాలు చెప్పి దళితులంటే ప్రాణం అని నమ్మించి అధికారంలోకి వచ్చాక దళితులు పై దమన కాండ సాగించి దళితులను ఊసకోత కోసిన ఘనుడు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు 6 లక్షల కోట్లకు పైగా అవినీతి చేశాడని ఆధారాలు ఉన్నాయని పుస్తకాలు ముంద్రించారు. జగన్ సీఎం అయ్యి నాలుగేళ్ల అయినా ప్రభుత్వం ఆయన చేతుల్లోనే ఉన్న చంద్రబాబుపై కానీ కుటుంబ సభ్యులపై కానీ ఆరు రూపాయల అవినీతిని నిరూపించలేక పొయ్యారు. రాష్ట్రం మొత్తాన్ని నకిలీ లిక్కర్ తో ముంచి వేల కోట్లు దంటూ కొంటున్నారు. అధికారంలోకి వస్తే అంచెలంచెలుగా మద్యనిషేధం విధిస్తానని, మహిళలను నమ్మించి ఓట్లు కొల్లగొట్టారు, భవిష్యత్ తాగబోయే మద్యాన్నికూడా రూ 25 వేలకోట్లకు తాకట్టు పెట్టి ఋణం తెచ్చారు.కమీషన్ల కోసం కక్కుర్తి పడి కల్తీ మద్యం అమ్ముతూ మందు బాబుల ఆస్తులు, ఆరోగ్యాన్ని గుల్ల చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని కల్తీ బ్రాండ్లు అమ్మడమే కాక, మద్యం అమ్మకాలపై టార్గెట్లు పెట్టి మరీ ఆదాయం పెంచుకుంటున్నారు తప్ప మద్యనిషేదం అమలుకు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం.



నీరుకొండ ప్రసాద్

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు. ఆంధ్రాను గంజాయి రాష్ట్రంగా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుంది. జగన్ అసమర్థత పాలన వలన రాష్ట్రాభివృద్ధి కుంటు పడింది. ధనిక సీఎం ఆంధ్రాను పేద రాష్ట్రంగా మార్చారు. - కేశినేని నాని, విజయవాడ ఎంపీ



# చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత నానీలకు లేదు: కొల్లు

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక హక్కు పేర్ని నాని, కొడాలి నానిలకు లేదని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడ ఆటోనగర్‌లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చంద్రబాబు యాత్ర ఎప్పుడొస్తుందని ఎదురుచూస్తున్నారన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలలో రెండు పార్లమెంట్లలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతం అయ్యిందన్నారు. 12వ తేదీ రాత్రి ఒంటి గంట వరకు ప్రజలే మధ్యే గడపడం, దాదాపు ఆరు గంటలు ఆలస్యమైన ప్రజలు రోడ్లపై. ఆడబిడ్డలు చంటిబిడ్డలతో ఎదురుచూస్తున్నారంటే పిల్లల భవిష్యత్తు కోసం మళ్లీ చంద్రబాబు రావాలి. ఆయన్ని ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలందరూ ఎదురుచూస్తున్నారన్నారు.

హృదయాన్ని కదిలించే సంఘటన అర్ధరాత్రి 12 గంటలకు చంద్రబాబు వచ్చినప్పుడు జరిగిందన్నారు. " మచిలీపట్నం నూరుద్దీన్‌పేటకు చెందిన పర్వీన్ అనే మానసిక దివ్యాంగురాలు తన సమస్య చెప్పుకోవడానికి వేచివుంది. నడవలేదు, మాట్లాడలేదు. కలెక్టరేట్‌కు నాలుగుసార్లు వెళ్లాను. అయ్యా నాకు పెన్షన్ ఇవ్వటం లేదని చెప్పి ఆ తల్లిదండ్రులు బాబును వేడుకోవడం జరిగింది. బాబు గారి సెల్ఫీ చాలెంజ్ చెప్పినా కూడా ప్రభుత్వం దగ్గర నుండి సమాధానం లేదు. పర్వీన్ తండ్రి ఆర్టీసీలో చిన్న ఉద్యోగం చేసి. రూ.1900 పెన్షన్ వస్తుంది, ఇళ్లుంది. 300 యూనిట్ల కరెంటు బిల్లు వస్తుందని చెప్పి సిగ్గులేకుండా పేర్ని




నాని మాట్లాడుతున్నాడు. మీకు, మీ ముఖ్యమంత్రికి మానవత్వం లేదా?" అని ప్రశ్నించారు పర్వీన్ కుటుంబం ఉన్న ఇంటి పరిసరాలు, వారున్న గది పరిసరాలు మీకు పంపుతాము చూడండి. మంచంపై ఆమె దీనస్థితి, ఇప్పటికైనా అధికారులువెళ్లి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు వెంటనే ప్రతినెలా 3వేల చొప్పున తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేవరకు 36వేల చెక్కును అందజేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చే మొట్టమొదటి పెన్షన్ ఆ దివ్యాంగురాలికి ఇస్తానని వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు.

చంద్రబాబు గురించి మాట్లాడటానికి పేర్ని నాని, కొడాలి నానికి అర్హత ఉందా? మీ దోపిడీలను ప్రశ్నించినందుకు ముఖ్యమంత్రి చేస్తున్న అరాచకాల గురించి మాట్లాడితే మీరు మాట్లాడతున్నారా. వీరు ఎంతకి దిగజారారంటే మహనీయుడు ఔరంగజేబు రహమతుల్లాను ముస్లిం సోదరులు చాలా పవిత్రంగా భావిస్తారు, ఔరంగజేబుపై పేర్ని నాని వ్యాఖ్యలతో ముస్లింల మనోభావాలు దెబ్బతినేవిధంగా మాట్లాడతారా?, రాజుగా/చక్రవర్తిగా ఉన్న టోపీలు అమ్ముకుని వాటిపై వచ్చిన ఆదాయంపై జీవించారే తప్ప మీలా అవినీతి చేయలా? ఆయన ప్రపంచంలోనే అతిపెద్ద సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసినా పందికొక్కుల్లా మీకులా బొక్కలా. పేర్ని నాని దీనిపై సమాధానం చెప్పాలన్నారు. వాళ్ల అవినీతిపై చంద్రబాబు గారు స్పష్టంగా చెప్పారు. మట్టి, ఇసుక, బసుకాసురుడు. మా తీర ప్రాంతంలో సీఆర్‌జెడ్ ఏరియాలో మట్టి తవ్వకాలు జరుగుతావుంటే కలెక్టర్/ఆర్డీవో నిద్రపోతున్నారు. ఎన్నిసార్లు మేం చెప్పినా దారుణంగా అమ్ముడుపోతున్నారు. ఇళ్లస్థలాల పేరిట పూడ్చుకుంటున్నారు. బిల్లులు పెట్టుకున్న వారి డబ్బులు దొబ్బేస్తున్నారు. దాదాపు 9 కోట్ల బిల్లులు ఈ షాడోలు కొట్టేసారని ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారు విమర్శించారు. మా దగ్గరా మీ అవినీత భాగోతాలు వివరాలు మొత్తం ఉన్నాయి. ఈ నాలుగేళ్లలో వందల కోట్లు దోచుకున్నారంటే. ఇవన్నీ లెక్కలు ఎక్కడకు పోవు మొత్తం మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే బయటపెట్టించి కక్కిస్తామని హెచ్చరించారు. మాట్లాడితే బందరు పోర్టు అంటారు పోర్టు నిర్మాణం ఆరంభమైంది 2019లో మీరు కంటిన్యు చేస్తుంటే లోడిరగ్, అన్‌లోడిరగ్ జరుగుతావుండేది. ఆపేసి ఇప్పుడు కొత్త డ్రామాలు ఆడుతున్నారు.

గుడివాడ బూతుల నాని ఏం మాట్లాడతాడో తెలియదు, ఎన్టీఆర్ గారి విగ్రహాన్ని ఈయన పెట్టించాడంట అంటే జూనియర్ ఎన్టీఆర్ విగ్రహాన్ని పెడితే చంద్రబాబు పెట్టించినట్లు కాదా? అని నిలదీశారు.

# దళిత ద్రోహి జగనే: పిల్లి మాణిక్యరావు

ముఖ్యమంత్రి దళిత ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని, దళితులకు మేలు చేసింది జగన్ కాదని, నిజంగా మేలు చేసింది స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబే అని టీడీపీ అధికారప్రతినిధి పిల్లి మాణిక్యరావు తెలిపారు.

జగన్ రాష్ట్రముఖ్యమంత్రిగా ఉండటం నిజంగా ప్రజల దౌర్భాగ్యమని, ఏపీకి దరిద్రమని, కేవ లం డబ్బు, భూములమీద ఆశ, లక్షలకోట్లు కొట్టేయాలన్న దురాశతప్ప ఆయనకు మరేమీ పట్టడంలేదని, ఈమధ్యకాలంలో జరుగుతున్నవి చూస్తుంటే, జగన్ తనతండ్రి మరణాన్ని కోరుకొని, ఆయన ఎప్పుడుచనిపోతాడా అని ఎదురు చూశాడని అర్థమవుతోందన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ..

"రాజశేఖర్ రెడ్డి చనిపోతే బాగుండు. ఆయన అధికారంతో తాను అక్రమంగా సంపాదించిన సొమ్ముతో ముఖ్యమంత్రి పీఠం ఎక్కవచ్చునని జగన్ దుర్మార్గంగా ఆలోచించాడు. సాక్షి పత్రికలో రాసేరాతలు.. ఆ ఛానల్ లో చూపించే నీతిమాలిన కథనాలే అందుకు నిదర్శనం. సాక్షి దినపత్రిక అసలు పత్రికేకాదు. జర్నలిజం విలువలకు కట్టుబడి. నీతి, నిబద్ధతతో పనిచేసే పత్రికల్నే ఇప్పటివరకు మనంచూశాం. కానీ జగన్ తన అవినీతి సొమ్ముతో ఏర్పాటు చేసిన సాక్షి పత్రిక. సాక్షి ఛానల్ సృష్టించిన విషపురాతలు, రక్తపుమడుగుల్లోంచే జగన్ అధికారంలోకి వచ్చాడు. అతని ఆలోచనా విధానం చూస్తే ఎంతటి దుర్మార్గుడో అర్థమవుతోంది.

వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు పెల్లుబకాయి . ఆ సమయంలో జగన్ మాట్లాడుతూ. "తన తండ్రి చనిపోయాడంటే నమ్మలేకపోతున్నాను. హెలికాప్టర్ ప్రమాదంలో మా నాన్నచనిపోవడం ఏమిటి? రిలయన్స్ వారు, కాంగ్రెస్ కలిసి మా నాన్నను చంపేశారు." అన్నాడు. ఆయన మాటల్ని యథాతథంగా సాక్షిలో ప్రచురించారు. జగన్ వ్యాఖ్యలతో వై.ఎస్.ని అభిమానించేవారంతా ఆగ్రహంతో రిలయన్స్ సంస్థలపై దాడికి పాల్పడ్డారు. కాంగ్రెస్‌ను భయపెట్టి ఎలాగైనా ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యేలతో సంతకాలు పెట్టించిన జగన్ ఆటలు సాగలేదు.



దాంతో సొంతపార్టీ పెట్టి. ఓదార్పుపేరుతో ప్రజల్ని మాయమాటలతో వంచించి ఎట్టకేలకు 2019లో ముఖ్యమంత్రి అయ్యాడు.

తనతండ్రి చావుకి రిలయన్స్ కారణమని గతంలో చెప్పిన జగన్, ముఖ్యమంత్రి కాగానే అదే రిలయన్స్ సంస్థ అధినేత ముకేశ్ అంబానీ చెప్పిన పరిమల్ నత్వానికి రాజ్యసభ సీటు ఇచ్చాడు. అంబానీ సంస్థకు, అదానీకి అప్పనంగా రాష్ట్రంలోని భూముల్ని, ఆస్తుల్ని, పోర్టు ల్ని, విమానాశ్రయాల్ని కట్టబెడుతున్నాడు. అంతటితో ఆగకుండా చంద్రబాబుపై సాక్షి మీడియాలో నీతిమాలిన ప్రచారం చేయించిన వ్యక్తి జగన్. పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని, వేంకటేశ్వరస్వామి నగలు టీడీపీ అధినేత ఇంట్లో ఉన్నాయని సాక్షిమీడియాలో దిక్కుమాలిన ప్రచారం చేయించి, హిందువుల్ని నమ్మించాడు. తన అవినీతి మీడియాతో ఒకపక్క ప్రజల్ని ఏమారుస్తూనే, మరోపక్క కోడికత్తి డ్రామాకు, సొంత బాబాయ్ హత్య కు పథకరచన చేశాడు.

విశాఖ విమానాశ్రయంలో చిన్నకోడికత్తితో దళిత యువకుడైన శ్రీనివాస్‌తో భుజంపై గీయించు కొని, అక్కడే నానాయాగీ చేసి, ఏపీప్రభుత్వాన్ని, పోలీసుల్ని అనరాని మాటలని ఎంచక్కా విమానం ఎక్కి హైదరాబాద్ వెళ్లిపోయాడు. అక్కడ పెద్ద ఆసుపత్రిలోచేరి, చిన్నకట్టుకట్టించుకొని దానిగురించి కూడా సాక్షిమీడియాలో చిలువలుపలువలుగా దుర్మార్గపు ప్రచారంచేశాడు. 'కోడికత్తి సర్కారుకత్తే' అని, 'నారావారి కత్తి' అని 'శ్రీనివాస్‌కు చంద్రబాబు కత్తి ఇచ్చి జగన్‌ను పొడిపించాడని, జగన్‌కు వస్తున్న ఆదరణచూసి ఓర్వలేకే ఈపనిచేశారు'. అని సాక్షిమీ డియా 2018లో సిగ్గు, శరంలేకుండా పచ్చిగా బొంకింది. దాంతో జగన్ ప్రజల్లోసానుభూతి పొందాడు. దానితర్వాత 2019లో సొంత బాబాయ్ ని గొడ్డలితోవేయించిన జగన్, ఆ దుర్మార్గా న్ని కూడా సాక్షి మీడియాద్వారా చంద్రబాబుకి, టీడీపీకి అంటగట్టేందుకు విఫలయత్నం చేశాడు. బాబాయ్ ని తానేచంపించి, తానే మీడియా ముందుకు వచ్చి నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలుచెప్పాడు. ఆఖరికి సాక్షిమీడియాలో చంద్రబాబుకత్తిపట్టుకున్న ఫోటోలు వేసి ప్రజ ల్ని నమ్మించే ప్రయత్నంచేసి, ప్రజలఓట్లు కొల్లగొట్టి, ఎట్టకేలకు బాబాయ్ రక్తపు మరకలతో అధికారాన్ని దక్కించుకున్నాడు.

ఇన్నిదుర్మార్గాలు, హత్యలు, హత్యావ్యూహాలు, స్వీయ హత్యారచనలు చేసింది కేవలం ముఖ్యమంత్రి కావడానికే. ఇలా అధికారంకోసం జగన్ చేయని నేరవ్యూహాలు, దుర్మార్గాలులేవు. అలాంటి వ్యక్తి ఈ నాలుగేళ్లల్లో దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, ఘోరాలకు తెగబడుతూ, మరలా దళితులే తనబంధువులు అన్నట్లు వారిని నమ్మించడానికి సాక్షిలో తప్పుడు రాతలు రాయిస్తూ విషప్రచారానికి తెరలేపాడు. దళితులకు ఎవరిహయాంలో మేలుజరిగిందో, ఎవరు నిజంగా దళితులకు మంచిచేశారో చెప్పడానికి, ఆధారాలతో సహా నిరూపించడానికి తాముసిద్ధం. జగన్ గానీ, అతనిప్రభుత్వంలోని వారుగానీ చర్చకు వస్తే, వైసీపీప్రభుత్వంలో దళితులపై జరిగిన దారుణాలు.. మారణ హెూమాన్ని కళ్లకు కట్టినట్టు చూపిస్తాం. జగన్ అవినీతిపత్రిక అయిన సాక్షి అసలు దినపత్రికే కాదు. దాన్నిచూస్తేనే యాక్ ఛీ అనాలనిపిస్తుంది. జగన్ విసిరే చిల్లరకు ఆశపడి, తమ జ్ఞానాన్ని ప్రజల వినాశనానికి వినియోగించే పేటీఎమ్ బ్యాచ్ వారి చదువుని, జ్ఞానాన్ని, తెలివిని తప్పుడు మార్ఫింగ్ లకు వినియోగించవద్దని, సమాజవినా శనంలో పావులుకావొద్దని హితవుపలుకుతున్నాం. అని మాణిక్యరావు హితవుపలికారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

సంచలనాత్మక ఢిల్లీ మద్యం విధాన కుంభకోణం కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఆదివారం తమ ఎదుట హాజరు కావాలంటూ ఏకంగా ఢిల్లీ సీఎంకు సీబీఐ సమన్లు జారిచేసింది.
- అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్యమంత్రి



# 'పుల్వామా' పై నా నోరు మూశారు

## - జమ్ముకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్



జమ్మూ కశ్మీర్‌లో విధిలేని సంఘటనలతో సతమతమవుతున్న సమయం పుల్వామా ఘటనపై తనను నరేంద్ర మోదీ ప్రభుత్వం నోరుమూయించిందని జమ్ము కశ్మీర్ మాజీ గవర్నర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ వెల్లడించారు. తాను గవర్నర్‌గా ఉన్నప్పుడు పుల్వామాపై నివేదిక సమర్పించే సమయంలో 'తుమ్ అభి చుప్ రహెూ' అని చెప్పి మోదీ తనను మాట్లాడనివ్వలేదని ఒక ఇంటర్వ్యూలో ఆరోపించారు. పుల్వామా మారణకాండకు కేంద్రం చేసిన తప్పులే కారణమని ఆయన ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం అప్‌లోడ్ చేసిన ది వైర్ న్యూస్ పోర్టల్ కోసం జర్నలిస్ట్ కరణ్ థాపర్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, ప్రధానమంత్రి 'అవినీతిని పెద్దగా ద్వేషించ'రని, 'అవగాహన లేని వారని మాలిక్ అన్నారు. ఇంటర్వ్యూ అప్‌లోడ్ అయిన తర్వాత, మాలిక్ చేసిన ఆరోపణలపై పీఎంఓ, ఇతర మంత్రిత్వ శాఖల అభిప్రాయాన్ని టెలిగ్రాఫ్ కోరగా శుక్రవారం అర్ధరాత్రి వరకు ఎటువంటి స్పందన రాలేదు. మాలిక్ పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో చరణ్ సింగ్ గొడుగు కింద తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. తరువాత బిజెపి పంచకు చేరారు 2024లో కాంగ్రెస్ తరఫున ప్రచారం చేయాలనే కోరికను ఆయన ఇటీవల వ్యక్తం చేశారు. అయితే తాను ఏ రాజకీయ పార్టీలో చేరబోనని లేదా ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పారు. మాలిక్‌ను 2017లో మోదీ ప్రభుత్వం బిహార్ గవర్నర్‌గా నియమించింది. 2018లో జమ్మూ-కశ్మీర్‌కు బదిలీ చేయబడింది. పుల్వామా మారణకాండ 2019లో జరిగింది. 2019లో బీజేపీ తిరిగి అధికారంలోకి వచ్చినప్పుడు, మాలిక్‌ను ఆ పదవిలో కొనసాగించారు. కశ్మీర్‌కు ప్రత్యేక హెూదా తొలగించి, సుదీర్ఘ ఇంటర్నెట్ షట్‌డౌన్‌లో ఉందారు. రాష్ట్రం కేంద్ర పాలిత ప్రాంతంగా మారినప్పుడు, గవర్నర్ కాకుండా లెఫ్టినెంట్ గవర్నర్ అధ్యక్షత వహించడానికి, మాలిక్ గోవాలోని రాజ్ భవన్‌కు బదిలీ చేయబడ్డారు. ఇంటర్వ్యూలో, మాలిక్ ఫిబ్రవరి 2019లో పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ కాన్వాయ్‌పై బాంబు దాడి చేసి 40 మంది జవాన్లను చంపి, బిజెపి ఎన్నికల అంశంగా మార్చడం గురించి మాట్లాడారు. 'సిఆర్‌పిఎఫ్ ప్రజలు తమ ప్రజలను తీసుకెళ్లేందుకు విమానాన్ని అడిగారు ఎందుకంటే ఇంత పెద్ద కాన్వాయ్ ఎప్పుడూ రోడ్డు మార్గంలో వెళ్లదు. వారు హెూం మంత్రిత్వ శాఖను అడిగారు. వారు ఇవ్వడానికి నిరాకరించారు. వారికి కేవలం ఐదు విమానాలు మాత్రమే అవసరం. వారికి విమానాలు ఇవ్వలేదు." అని మాలిక్ చెప్పారు. 2019 ఫిబ్రవరి 14 సాయంత్రం రికార్డింగ్ చేస్తూ, ఉత్తరాఖండ్‌లోని కార్బెట్ నేషనల్ పార్క్ వెలుపల నుంచి ప్రధాని తనకు ఫోన్ చేశారని చెప్పారు. 'నేను అదే రోజు సాయంత్రం ప్రధాన మంత్రికి చెప్పాను. ఇది మన తప్పు. మేం విమానం ఇచ్చి ఉంటే ఇలా జరిగేది కాదు. 'తుమ్ అభి చుప్ రహెూ...' అని ఆయన నాతో అన్నారు. 'యే సబ్ మత్ బోలో. యే కోయి ఔర్ చీజ్ హై. హమే బోల్నే దో.' (జాతీయ భద్రతా సలహాదారు అజిత్) దోవల్ కూడా నాతో. 'యే సబ్ మత్ బోలియే. ఆప్ చుప్ రహియే (ఇదంతా చెప్పకండి. మౌనంగా ఉండండి. ముజే లాగ్ గయా థా కి అబ్ యే సారా ఓనస్ పాకిస్థాన్ కే తరఫ్ జానా హై తో 'చుప్ రహియే' (బాధ్యత పాకిస్థాన్‌కు బదిలీ చేయబడుతుందని నేను గ్రహించాను, కాబట్టి ' నిశ్శబ్దంగా ఉండు')" అని మాలిక్ చెప్పారు. 'ఇది 100 శాతం ఇంటెలిజెన్స్ వైఫల్యం' అని ఆయన చెప్పారు. 300 కిలోల పేలుడు పదార్థాలతో కూడిన కారు (కాన్వాయ్‌లోకి దూసుకెళ్లింది) బాంబు దాడికి ముందు 10-12 రోజుల పాటు ఆ ప్రాంతంలోని గ్రామాల చుట్టూ తిరిగినా ఎవరూ గమనించలేదని మాలిక్ చెప్పారు.

## గోవా చేరుకున్న జీ-20 మొదటి బృందం

వచ్చే వారం గోవాలో ఆరోగ్యంపై జరగనున్న జి 20 సమావేశంలో పాల్గొననున్న స్విట్జర్లాండ్, అమెరికా ప్రతినిధులు శనివారం రాష్ట్రానికి చేరుకున్నారని అధికారి ఒకరు తెలిపారు. ఏప్రిల్ 17 నుంచి ప్రారంభమయ్యే మూడు రోజుల సెకండ్ హెల్త్ వర్కింగ్ గ్రూప్ 20 జి 20 మావేశానికి గోవా చేరుకున్న అంతర్జాతీయ ప్రతినిధుల తొలి బృందం ఇదేనని ఆయన తెలిపారు. స్విట్జర్లాండ్ నుంచి ఏడుగురు, యుఎస్‌ఎ నుంచి ఇద్దరు ప్రతినిధులు శనివారం తెల్లవారుజామున దబోలిమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారని ప్రభుత్వ సీనియర్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

## సూరత్‌లో ఆరుగురు కార్పొరేటర్లు ఆప్‌కు గుడ్‌బై

గుజరాత్‌లోని సూరత్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక పౌర సంస్థలో ఆరుగురు కార్పొరేటర్లు అధికార భారతీయ జనతా పార్టీ (బిజెపి)లో చేరారని పార్టీ కార్యకర్త ఒకరు శనివారం తెలిపారు. ఈ కార్పొరేటర్లు శుక్రవారం అర్ధరాత్రి గుజరాత్ హెూం శాఖ సహాయ మంత్రి హర్ష్ సంఘవి సమక్షంలో కాషాయ పార్టీలో చేరారు. సూరత్ మున్సిపల్ కార్పొరేషన్(120)లో 27 స్థానాలు గెలుచుకోవడం ద్వారా ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. బీజేపీ 93 సీట్లు గెలుచుకోగా కాంగ్రెస్ ఖాతా తెరవలేక పోయింది. ఐదుగురు ఆప్ కార్పొరేటర్లు ఫిబ్రవరి 2022లో బీజేపీలో చేరారు. అయితే వారిలో ఒకరు తిరిగి ఆప్‌లోకి వచ్చారు. ఇప్పుడు మరో ఆరుగురు కార్పొరేటర్లు అధికార పార్టీలో చేరడంతో ఆప్ బలం 17కి పడిపోయింది.

## ద్వేషపూరిత వ్యాఖ్యలకు నోటీసులు

సోషల్ మీడియాలో ద్వేషపూరిత కంటెంట్‌ను పోస్ట్ చేశారనే ఆరోపణలపై కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలోని ఎనిమిది మంది భారతీయ జనతా పార్టీ (బిజెపి) కార్యకర్తలకు ఛత్తీస్‌గఢ్ పోలీసులు నోటీసులు జారీ చేశారని, వారిని తమ ఎదుట హాజరు కావాలని కోరినట్లు ఒక అధికారి తెలిపారు. శుక్రవారం నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.
"ఈ నోటీసులలో, ఈ బిజెపి కార్యకర్తలు పోలీసుల ముందు హాజరు కావాలని, అటువంటి పోస్టలకు సంబంధించిన వాస్తవ ప్రకటనలను సమర్పించాలని కోరారు" అని రాయ్‌పూర్ సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ ప్రశాంత్ అగర్వాల్ తెలిపారు. ఎనిమిది మంది కార్యకర్తల్లో బీజేపీ అధికార ప్రతినిధి సంజయ్ శ్రీవాస్తవ, బీజేపీ ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఐటీ సెల్ ఇన్‌ఛార్జ్ సునీల్ పిళ్లై ప్రభృతులున్నారు. ఈ సోషల్ మీడియా పోస్టలు విద్వేషాన్ని వ్యాప్తి జరగకుండా చేయాలి.

## లోయలో బస్సు బోల్తా : 12 మంది మృతి



శనివారం తెల్లవారుజామున మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో పాత ముంబై-పూణే హైవేపై ప్రయాణిస్తున్న బస్సు లోయలో పడిపోవడంతో కనీసం 12 మంది మరణించారు 27 మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. సంప్రదాయ సంగీత బృందానికి చెందిన వారితో కూడిన ప్రైవేట్ బస్సు పూణె నుంచి ముంబైకి వెళ్తుండగా తెల్లవారుజామున 4.50 గంటలకు హైవేపై షింగ్రోబా దేవాలయం సమీపంలో ఉన్న లోయలో పడిపోయిందని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఖోపోలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. మృతులు, క్షతగాత్రులు ముంబైలోని సియోన్, గోరేగావ్, పొరుగున ఉన్న పాల్ఘర్ జిల్లాలోని విరార్‌కు చెందిన వారని రాయ్‌ఘడ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) సోమనాథ్ ఘర్గే తెలిపారు. క్షతగాత్రులను ఖోపోలి గ్రామీణ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. మృతులు, క్షతగాత్రులు 18 నుంచి 25 ఏళ్ల మధ్య వయస్కులేనని అదనపు ఎస్పీ అతుల్ జెండే తెలిపారు.

## ప్రభుత్వ క్వార్టర్‌ను ఖాళీ చేసిన రాహుల్



కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభ మాజీ సభ్యుడు రాహుల్ గాంధీ శుక్రవారం న్యూఢిల్లీలోని 12 తుగ్లక్ లేన్‌లోని తన అధికారిక బంగ్లాను ఖాళీ చేయడంతో కార్మికులు వస్తువులను తరలిస్తున్నారు. కాంగ్రెస్ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ, పరువునష్టం కేసులో తన శిక్షను నిలిపివేసేందుకు అప్పీల్ ఫలితం కోసం వేచి ఉండకుండా, ఏప్రిల్ 14న తన 12, తుగ్లక్ లేన్ బంగ్లాను ఖాళీ చేశారు. తన వస్తువులను మార్చడం ప్రారంభించారు. పరువు నష్టం కేసులో దోషిగా తేలడంతో లోక్‌సభకు అనర్హత వేటు పడిన నేపథ్యంలో, ఏప్రిల్ 22లోగా 12, తుగ్లక్ లేన్ ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని శ్రీ గాంధీని కోరారు.

## జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు అమర్‌నాథ్ యాత్ర

దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్రానికి వార్షిక తీర్థయాత్ర జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 వరకు కొనసాగుతుందని అధికారులు శుక్రవారం తెలిపారు. తీర్థయాత్రకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 17న ప్రారంభమవుతుంది. రాజ్‌భవన్‌లో జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అధ్యక్షతన జరిగిన శ్రీ అమర్‌నాథ్‌జీ పుణ్యక్షేత్రం బోర్డు 44వ సమావేశంలో తీర్థయాత్ర షెడ్యూల్‌ను నిర్ణయించారు.

## బీహార్‌లో కల్తీ మద్యానికి 8 మంది బలి

బిహార్‌లో కల్తీ మద్యం సేవించి ఎనిమిది మంది మరణించగా, మరో 25 మంది ఆసుపత్రి పాలయ్యారు. పాట్నాకు వాయువ్యంగా 150 కిలోమీటర్ల దూరంలో లక్ష్మీపూర్, పహార్‌పూర్ నిషేధవించినప్పటి నుంచి బిహార్‌లో ఇటువంటి మరణాలు అనేకం జరిగాయి.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/



'నయా' లేదా 'పురాన' పాకిస్తాన్‌పై చర్చకు బదులు "మన పాకిస్తాన్"పై దృష్టి పెట్టాలి. దేశం అభివృద్ధి, విజయాల వైపు ప్రయాణంలో సైన్యం పూర్తి మద్దతు అందించింది. ప్రస్తుత భద్రతాపై మిలిటరీ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని వివరించారు. - అసిమ్ మునీర్, ఆర్మీ చీఫ్ జనరల్

## మాక్రాన్ వివాదాస్పద పెన్షన్ బిల్లుకు ఆమోదం

పారిస్ - అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రతిపాదించిన వివాదాస్పద పెన్షన్ బల్లుకు ఫ్రాన్స్ రాజ్యాంగ మండలి శుక్రవారం నాడు ఆమోదం పలికింది. దీంతో కొంతకాలంగా దేశవ్యాప్త ఉద్యమం వల్ల మాక్రాన్ ప్రతిష్ట కొంతమేరకు దెబ్బతిన్నది. రిటైర్మెంట్ వయస్సును 62 నుంచి 64 సంవత్సరాలకు పెంచే ఈ బిల్లులోని ప్రధాన అంశం. ఈ నిర్ణయం పింఛను పథకంపై విమర్శకులను నిరుత్సాహపరిచింది లేదా ఆగ్రహానికి గురి చేసింది. శుక్రవారం సాయంత్రం పారిస్‌లో వందలాది మంది యూనియన్ కార్యకర్తలు, ఇతరులు శాంతియుతంగా సమావేశమయ్యారు. కొన్ని సమూహాలు చారిత్రాత్మకమైన బాస్టిల్ ప్లాజా, వెలుపల ప్రదర్శనాలు నిర్వహించాయి. చెత్త డబ్బాలు, స్కూటర్‌లకు నిప్పంటించాయి. పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి వారిని వెనక్కి నెట్టారు.



ఎన్నారై టిడిపి, కువైట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

# జపాన్ ప్రధానిపై స్మోక్‌బాంబ్!

జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా వాకయామా నగరంలో ప్రసంగిస్తున్న సమయంలో ఆయనపై 'స్మోక్ బాంబ్' దాడి జరిగింది. వెంటనే భద్రతా సిబ్బంది ఆయన్ని వేదిక మీద నుంచి పక్కకు తీసుకెళ్లింది. క్యోడో వార్తా సంస్థ సహా అనేక వార్తాసంస్థలు ఈ ఘటన గురించి వివరాలు అందించాయి. ప్రధాన మంత్రి ఫుమియో కిషిడా శనివారం పర్యటన సందర్భంగా పశ్చిమ జపాన్‌లోని ఓడరేవులో భారీ పేలుడు సంభవించింది. అయితే ఎటువంటి గాయాలు సంభవించలేదని జపాన్‌కు చెందిన టెలివిజన్ నివేదించింది. మిస్టర్ కిషిడా క్షేమంగా ఉన్నారు. వాకయామా ప్రిఫెక్చురల్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు తరలించారని టెలివిజన్ తెలిపింది. ఏర్పాటుచేసిన వేదిక నుంచి ఆయన ప్రసంగిస్తుండగా 'స్మోక్ బాంబ్ విసిరినట్లు తెలిపాయి. అయితే సంఘటన స్థలంలో గాయాలు లేదా నష్టం జరిగినట్లు తక్షణ సంకేతాలు లేవు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థి తరపున పీఎం కిషిడా వాకయామా ప్రిఫెక్చర్‌లోని సైకజాకి ఓడరేవును సందర్శించారు. శనివారం బహిరంగ ప్రసంగం సందర్భంగా ప్రధాని వైపు పైపులాంటి



వస్తువు విసిరారు. ఘటనా స్థలంలో పేలుడు లాంటి శబ్దం వినిపించినట్లు సమాచారం. కాగా, ఘటన తర్వాత ప్రధాని సురక్షితంగా బయటపడ్డారు. ఆ ప్రాంతంలో పరిస్థితి భద్రతాదళాల అదుపులోకి వచ్చేంతవరకు ఆయన్ని ఆ చుట్టుపక్కలే సురక్షిత ప్రదేశంలో ఉంచారు.
మరోవైపు, ఘటనా స్థలంలో అనుమానితుడిగా భావిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. కిషిడాకు ముందు ప్రధాన మంత్రిగా పనిచేసిన షింజో అబే ప్రచార ప్రసంగం చేస్తున్నప్పుడు హత్య చేయబడిన తొమ్మిది నెలల తర్వాత ఈ సంఘటన జరిగింది. జపాన్ మాజీ ప్రధాని షింజో అబే షూటర్‌పై హత్యా నేరం నమోదైంది. ప్రస్తుత దాడికి సంబంధించి ప్రసంగ వేదిక వద్ద పెద్ద పేలుడుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జపాన్ పార్లమెంట్ దిగువ సభకు వివిధ ప్రాంతాల్లో ఈ నెలాఖరులో ఉప ఎన్నికలు జరగనున్నాయి.

మాజీ ప్రధాని షింజో అబే హత్య సందర్భంగా కనిపించిన భద్రతా లోపాలే ఇప్పుడూ కనిపించాయి. హిరోషిమాలో కిషిడా నిర్వహించనున్న మే శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈ వారాంతంలో గ్రూప్ ఆఫ్ సెవెన్ మంత్రివర్గ సమావేశాలు ప్రారంభమవుతున్నందున అనుమానిత దాడి జరిగింది.

# ఉక్రెయిన్ యుద్ధంలో ఎవరికీ ఆయుధాలివ్వం: చైనా

బీజింగ్ - ఉక్రెయిన్ యుద్ధంలో చైనా ఇరువైపులా ఎవరికీ ఆయుధాలు విక్రయించరమని చైనా స్పష్టంచేసింది. బీజింగ్ రష్యాకు సైనిక సహాయం అందించగలదని పాశ్చాత్య ఆందోళనలకు ప్రతిస్పందిస్తూ ఆ దేశ విదేశాంగ మంత్రి శుక్రవారం చెప్పారు. ఆయుధాల విక్రయంలో రష్యాకు చైనా సైనికసాయం అందించే అవకాశాలపై పాశ్చాత్యదేశాలు ఆందోళన



తాము అండగా ఉంటామని, ఆయుధాల విక్రయంలో దూరంగా ఉంటామని చైనా ప్రకటించింది. రష్యాకు ఆయుధాల విక్రయాల గురించి ఇంత స్పష్టమైన ప్రకటన చేసిన చైనా అత్యున్నత స్థాయి అధికారి క్విన్ గ్యాంగ్. ద్వంద్వ పౌర, సైనిక వినియోగంతో వస్తువుల ఎగుమతిని కూడా చైనా నియంత్రిస్తుందని తెలిపారు.యసైనిక వస్తువుల ఎగుమతి విషయంలో చైనా వివేకం,

వ్యక్తంచేస్తున్న నేపథ్యంలో ఈ అంశంలో తాము తటస్థంగా ఉంటామని బీజింగ్ ప్రకటించింది. ఉక్రెయిన్‌పై ఏకపక్ష దాడులను నిరసిస్తూ రష్యాపై పాశ్చాత్య దేశాలు కఠినమైన ఆంక్షలు విధించాయి. ఏదోరకంగా మాస్కోను ఏకాకిని చేసేందుకు ఆయా దేశాలు ప్రయత్నిస్తున్న సమయంలో రష్యాకు రాజకీయంగా,నైతికంగా, వ్యాపారపరంగా మాత్రమే

బాధ్యతాయుతమైన వైఖరిని అవలంబిస్తుందని క్విన్ ఒక వార్తా సమావేశంలో జర్మన్ కౌంటర్‌పార్ట్ అన్నాలెనా బేర్‌బాక్‌తో కలిసి చెప్పారు.
వివాదానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనడంలో సహాయం చేయడానికి చైనా సుముఖతను మంత్రి పునరుద్ఘాటించారు.

## ఇండోనేషియా ద్వీపాన్ని వణికించిన భూకంపం



జకార్తా - ఇండోనేషియాలోని ప్రధాన ద్వీపం జావా, పర్యాటక ద్వీపం బాలిలో శుక్రవారం బలమైన భూకంపం సంభవించింది. ఇది భయాందోళనలకు గురిచేసింది. అయితే తీవ్రమైన నష్టం లేదా ప్రాణనష్టం గురించి తక్షణ నివేదికలు లేవు. తూర్పు జావా ప్రావిన్స్‌లోని తీరప్రాంత నగరమైన తుబాన్‌కు ఉత్తరాన 594 కిలోమీటర్ల (369 మైళ్లు) పరిధిలో 7.0 తీవ్రతతో భూకంపం కేంద్రీకృతమైందని యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఇండోనేషియా వాతావరణ శాస్త్రం, జియోఫిజికల్ ఏజెన్సీ సునామీ ప్రమాదమేమీ లేదని, అయితే ప్రకంపనలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఏజెన్సీ ప్రాథమిక తీవ్రతను 6.6 వద్ద ఉంచింది. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న వీడియోలు సెంట్రల్ జావా, బాలిలోని పొరుగు ప్రావిన్సుల్లోని స్థానిక నివాసితులు, పర్యాటకులు ఇళ్లు, భవనాలు కొన్ని సెకన్ల పాటు ఊగిసలాడుతున్నట్లు చూపించాయి. 270 మిలియన్ల కంటే ఎక్కువ జనాభా ఉన్న దేశం తరచుగా భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు, సునామీలచే దెబ్బతింటోంది, ఎందుకంటే 'రింగ్ ఆఫ్ ఫైర్' అని పిలిచే పసిఫిక్ బేసిన్‌లోని అగ్నిపర్వతాల ఆర్క్, ఫాల్ట్ లైన్లకు ఇదే కేంద్రస్థానం.

## గుప్తా సోదరులు ఇప్పటికీ దక్షిణాఫ్రికా పౌరులే

జోహన్నెస్‌బర్గ్ - దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలోని ద్వీప దేశమైన వనాటు పౌరసత్వం పొందినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో పారిపోయిన భారతీయ సంతతికి చెందిన వ్యాపారులు రాజేష్, అతుల్ గుప్తా ఇప్పటికీ తమ పౌరులేనని దక్షిణాఫ్రికా ప్రభుత్వం తెలిపింది. మోసం, అవినీతి ఆరోపణలపై దేశంలో విచారణను ఎదుర్కొనేందుకు వీరిద్దరినీ అప్పగించాలన్న తన అభ్యర్థనను యుఏఈ తిరస్కరించిందని దక్షిణాఫ్రికా గత వారం తెలిపింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వీకెండ్స్‌లో ట్రావెల్ ప్లాన్ పెట్టుకోకూడదు. వీకెండ్స్‌లో ఎక్కువ మంది టూర్లకు వెళుతుంటారు. కాబట్టి ఆ సమయంలో విమాన ఛార్జీలు, హొటల్ రూమ్ ఛార్జీలు ఎక్కువగా ఉంటాయి. మంగళవారం నుంచి గురువారం మధ్యలో అయితే మంచిది.



# సికింద్రాబాద్ - తిరుపతి వందే భారత్ ఛార్జీలివే..




తెలుగు రాష్ట్రాల మధ్య మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలెక్కేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సెమీ హైస్పీడ్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ సికింద్రాబాద్ నుంచి శనివారం పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. అత్యాధునిక హంగులు.. విమాన తరహా ప్రయాణ అనుభూతిని కలిగించే ఈ రైలు నల్గొండ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు స్టేషన్లలో ఆగుతుందని ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. సికింద్రాబాద్ - తిరుపతి మధ్య నడిచే (20701) రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉదయం 6గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 2.30గంటలకు తిరుపతి చేరుకుంటుంది. అలాగే, తిరుపతి - సికింద్రాబాద్ (20702) రైలు తిరుపతి రైల్వేస్టేషన్ నుంచి మధ్యాహ్నం 3.15 గంటలకు బయల్దేరి రాత్రి 11.45 గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. మంగళవారం మినహా మిగిలిన రోజుల్లో ఈ రైలు సేవలందిస్తుంది. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ఈ రైలులో టికెట్ల ధరలను పరిశీలిస్తే సికింద్రాబాద్ నుంచి తిరుపతి ఏసీ ఛైర్‌కార్ టికెట్ ధర రూ.1680, ఎగ్జిక్యూటివ్ ఛైర్ కార్ టికెట్ ధరను రూ.3080లుగా నిర్ణయించారు. అదే, తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు ఏసీ ఛైర్‌కార్ టికెట్ ధర రూ.1625, ఎగ్జిక్యూటివ్ ఛైర్ కార్ టికెట్ ధరను రూ.3030లుగా పేర్కొన్నారు. ఈ రెండు ధరల్లో స్వల్ప వ్యత్యాసం గమనించవచ్చు. సికింద్రాబాద్-తిరుపతి టికెట్ ధరలను పరిశీలిస్తే బేస్ ఫేర్ రూ.1168గా నిర్ణయించారు. రిజర్వేషన్ ఛార్జీ రూ.40, సూపర్ ఫాస్ట్ ఛార్జీ రూ.45, మొత్తం జీఎస్టీ రూ.63గా పేర్కొన్నారు.

### సికింద్రాబాద్ నుంచి ఒక్కో స్టేషన్‌కు ఛార్జీలు ఇలా..

ఛైర్ కార్ :
సికింద్రాబాద్ నుంచి నల్గొండ - రూ.470
సికింద్రాబాద్ నుంచి గుంటూరు - రూ.865
సికింద్రాబాద్ నుంచి ఒంగోలు - రూ.1075
సికింద్రాబాద్ నుంచి నెల్లూరు - రూ.1270
సికింద్రాబాద్ నుంచి తిరుపతి - రూ.1680

ఎగ్జిక్యూటివ్ ఛైర్ కార్ ఛార్జీలు :
సికింద్రాబాద్ నుంచి నల్గొండ - రూ.900
సికింద్రాబాద్ నుంచి గుంటూరు - రూ.1620
సికింద్రాబాద్ నుంచి ఒంగోలు - రూ.2045
సికింద్రాబాద్ నుంచి నెల్లూరు - రూ.2455,
సికింద్రాబాద్ నుంచి తిరుపతి - రూ.3080

రైల్లో సరఫరా చేసే ఆహార పదార్థాలకు గానూ రూ.364 చొప్పున ఒక్కో ప్రయాణికుడి నుంచి క్యాటరింగ్ ఛార్జీ వసూలు చేయనున్నారు. అదే తిరుపతి- సికింద్రాబాద్ రైల్లో బేస ఛార్జీని రూ.1169గా పేర్కొన్నారు. కేటరింగ్ ఛార్జీని మాత్రం రూ.308గా పేర్కొన్నారు. దీంతో అప్ అండ్ డౌన్ ఛార్జీల్లో వ్యత్యాసం నెలకొంది.ఈ ఛార్జీలకు టికెట్ బుకింగ్ కన్వీనియెన్స్ ఛార్జీలు అదనంగా ఉంటాయి.

టూరిజం



## మొదటి అండర్ వాటర్ మెట్రో నగరంగా కోల్‌కతా

దేశంలో నీటి అడుగున మెట్రో రైలు (అండర్ వాటర్ మెట్రో) కలిగిన మొదటి నగరంగా కోల్‌కతా రికార్డుకెక్కనుంది. కోల్‌కతా మెట్రో రైల్ కార్పొరేషన్ (కేఎంఆర్‌సీ) ఆధ్వర్యంలో ఈస్ట్-వెస్ట్ కారిడార్‌లో ఈ ప్రాజెక్ట్ పూర్తవనుంది. హౌరా వయా కోల్‌కతా సాల్ట్ లేక్ వరకు మొత్తం 16.55 కి.మీ. ఉండే ఈ రైలు మార్గం, జూన్ 2023 నాటికల్లా పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు. హుగ్లీ నది నీటి అడుగున మెట్రో ట్రైన్ ట్రాక్ నిర్మించారు. అయితే, ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పూర్తయి మెట్రో రైలు పట్టాలెక్కాల్సి ఉండగా చిన్న చిన్న కారణాల వల్ల ఆలస్యం జరుగుతుంది. భూగర్భంలో నిర్మిస్తున్న సొరంగ మార్గం వల్ల నది చుట్టు పక్కల ఉన్న ఇండ్లకి పగుళ్లు ఏర్పడ్డాయి. ఇప్పటికే ముప్పావు పనులు పూర్తయ్యాయని, మిగతా పనులు పూర్తి చేసి అనుకున్న సమయానికంటే ముందే నీటి అడుగున ప్రయాణాన్ని మొదలు పెడతామని కేఎంఆర్ సీ తెలిపింది.



## పేదల ఊటీ.. యేర్కాడ్

తమిళనాడు రాష్ట్రంలో సేలం పట్టణానికి దగ్గర్లోగల "యేర్కాడ్" దేశంలోని హిల్‌స్టేషన్లలో ఒకటిగా పేరుగాంచింది. చెన్నై నగరానికి 370 కిలోమీటర్ల దూరంలో ఉన్న యేర్కాడ్‌ను "పేదల ఊటీ" అని ముద్దుగా పిలుస్తుంటారు. సెర్వరాయన్ పర్వత శ్రేణుల్లో సముద్ర మట్టానికి 1,500 మీటర్ల (4,920 అడుగులు) ఎత్తులో ఉండే యేర్కాడ్‌లో.. వేసవికాలంలో గరిష్ట ఉష్ణోగ్రత 30 డిగ్రీల సెల్సియస్‌గా, కనిష్ట ఉష్ణోగ్రత 16 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటుంది. అందుకే ఎప్పుడూ చల్లగా ఉండే, ఈ హిల్‌స్టేషన్‌ను ఏడాది పొడవునా పర్యాటకులు సందర్శిస్తుంటారు. తమిళ భాషలో "ఏరి" అంటే "సరస్సు" అనే అర్థం కాగా, "కాడు" అంటే "అడవి" అని అర్థం. ఏరి కాడు అనే పదాలే క్రమంగా "యేర్కాడ్"గా రూపాంతరం చెందినట్లు స్థానికులు చెబుతుంటారు. యేర్కాడ్ కాఫీ తోటలకు కమలా పండ్లకు ప్రసిద్ధి. యేర్కాడ్‌లో బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సారథ్యంలో నిర్వహించబడే "ఆర్కిడారియం" పర్యాటకులకు కనువిందు చేస్తుంటుంది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# చిత్రం



షూటింగ్‌లో బిజీగా ఉంటూనే మరోవైపు తన తదుపరి సినిమా కథల్ని ఓకే చేసే పనిలో ఉన్నారట చిరంజీవి. ఈ నేపథ్యంలో ఆయనకు 'బింబిసార' దర్శకుడు వశిష్ట చెప్పిన కథ బాగా నచ్చడంతో వెంటనే అంగీకరించారని అంటున్నారు.



3

ప్రశాంత్ నీల్ ప్రభాస్‌తో 'సలార్', ఎన్టీఆర్‌తో ఓ సినిమా పూర్తయ్యాక 'కేజీఎఫ్3'ని పట్టాలెక్కిస్తారా? ముందుగానే ప్రారంభిస్తారా? అన్నది తేలాల్సి ఉంది.



## వాళ్లు కేవలం చీరను మాత్రమే ధరించాలి

"మంచు ప్రదేశాల్లో డ్యాన్స్ చేసేటప్పుడు హీరోలు కోటు, శాలువా వంటివి వేసుకోవడానికి ఆస్కారముంటుంది కానీ, నాయికలకు ఆ అవకాశం ఉండదు. వాళ్లు కేవలం చీరను మాత్రమే ధరించాలి" అంటూ ఓ ఇంటర్వ్యూలో శ్రుతిహాసన్ చేసిన వ్యాఖ్యలు ఇటీవల చర్చనీయాంశమయ్యాయి. ఈ విషయంలో ఆమెను విమర్శిస్తూ సామాజిక మాధ్యమాల్లో కొందరు విమర్శలు కూడా చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమె సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఆసక్తికరంగా మారింది. "ప్రస్తుతం నా జీవితంలో నేను అత్యున్నత దశలో ఉన్నాను. ఎన్నో అవకాశాలు వస్తున్నాయి. ఎంతో గొప్పగా ఎదుగుతున్నా. నా జీవితం ఇంత అందంగా ఉన్నందుకు ఎంతో సంతోషిస్తున్నా. వీటన్నింటితో పాటు నాకు ఓ విషయం అర్థమైంది. మనల్ని అపార్థం చేసుకునే వాళ్లు ఎప్పుడూ ఉంటారు. అలాగే ప్రేమను చూపించే వాళ్లూ ఉంటారు" అని తన ట్వీట్‌లో రాసుకొచ్చింది శ్రుతి.



## గొప్ప మనసు చాటుకున్న హీరో అజిత్

సాధారణంగా స్టార్ హీరో కనిపిస్తే అభిమానులు ఫొటోలు, సెల్ఫీలు, ఆటోగ్రాఫ్ కోసం ఎగబడుతుంటారు. స్టార్స్ కూడా వారి మూడ్, బిజీ షెడ్యూల్ కారణంగా సింపుల్‌గా 'సారీ' అని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోతుంటారు. అయితే అజిత్ మాత్రం అలా చేయలేదు. 'ఒక్క సెల్ఫీ.. సర్' అని అడిగిన ఓ లేడీ ఫ్యాన్‌తో అజిత్ ఫొటో దిగడమే కాకుండా.. తన మంచి మనసు చాటుకున్నాడు. పది నెలల బిడ్డ, బ్యాగ్ మోయలేక ఇబ్బంది పడుతున్న ఆ లేడీ ఫ్యాన్‌కు సహాయం అందించారు. ఆమె బ్యాగ్‌ను స్వయంగా విమానం దాకా మోసుకుంటూ వెళ్లారు. ఈ ఘటన లండన్ ఎయిర్‌పోర్ట్‌లో చోటు చేసుకుంది. ఈ విషయాన్ని సదరు మహిళ భర్త సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు. బేబీ బ్యాగ్‌ను విమానం వచ్చే వరకు మోశారు. ఆ సమయంలో ఆయన చేతుల్లో ఓ సూట్ కేసు కూడా ఉంది.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## బార్సిలోనా ఓపెన్‌కు రఫా దూరం

క్లేకోర్టు కింగ్ రఫెల్ నాదల్ ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు కీలక సన్నాహక టోర్నీలకు దూరమవుతున్నాడు. తుంటి గాయం నుంచి పూర్తిగా కోలుకోని అతడు స్వదేశంలో జరిగే బార్సిలోనా ఓపెన్ ఆడకూడదని నిర్ణయించుకున్నాడు. ఇప్పటికే అతడు మాంటెకార్లో టోర్నీకి దూరమైన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియన్ ఓపెన్ సందర్భంగా నాదల్‌కు గాయమైంది. ఆ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో దిగిన నాదల్.. మెక్‌డొనాల్డ్‌తో రెండో రౌండ్‌లో ఓడాడు. "బార్సిలోనా నాకెంతో ప్రత్యేకమైన టోర్నీ. ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. కోలుకునే ప్రక్రియ వేగంగా సాగుతోంది. త్వరలో బరిలో దిగుతా" అని నాదల్ చెప్పాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| | |
|---|---|
| ముంబై xకోల్‌కతా | గుజరాత్xరాజస్థాన్ |
| ముంబై - మ.3.30 | అహ్మదాబాద్- రా.7.30 |

# ఈడెన్‌లో హ్యారీ చరిత్ర సన్‌రైజర్స్ హిస్టరీలో ఒకేఒక్కడు!



కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ చరిత్ర సృష్టించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ధనాధన్ షాట్లు ఆడిన అతను.. ఎడాపెడా బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలోనే ఈ ఐపీఎల్‌లో తొలి సెంచరీ బాదాడు. మిడిల్ ఓవర్లలో అతని ఇన్నింగ్స్ వేగం కొంత తగ్గినా కూడా ఆ తర్వాత పేసర్లు రాగానే మళ్లీ చెలరేగాడు. వరుసగా బౌండరీలు బాదాడు. కేవలం 55 బంతుల్లోనే 100 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అంతకుముందు ఆడిన మూడు మ్యాచుల్లో హ్యారీ బ్రూక్ పేలవ ప్రదర్శన చేశాడు. దీంతో అతన్ని మినీ వేలంలో రూ.13 కోట్లకు అనవసరంగా కొన్నారని, ఇలాంటి వారిని ఆడించడం కూడా వృథా అని విమర్శలు వచ్చాయి. వాటన్నింటినీ భరించిన బ్రూక్.. ఈ మ్యాచ్‌తో తనకు వచ్చిన చెడ్డపేరును తుడిచిపెట్టేశాడు. ప్రస్తుతం ఉన్న సన్‌రైజర్స్ బ్యాటింగ్ లైనప్‌లో ఈ టీం తరఫున సెంచరీలు చేసిన బ్యాటర్లు లేరు. ఇతర బ్యాటర్లు రాణించినా ఇప్పటి వరకు సెంచరీలు చేయలేదు. ఈ క్రమంలో బ్రూక్ చేసిన సెంచరీ చాలా ప్రత్యేకం. అంతేకాదు, సన్‌రైజర్స్ బ్యాటర్ వేరే జట్టు సొంత మైదానంలో ఇలా సెంచరీ చేయడం కూడా ఇదే తొలిసారి. గతంలో డేవిడ్ వార్నర్ వంటి ఆటగాళ్లు ఈ ఫ్రాంచైజీ కోసం సెంచరీలు చేసినా వీళ్లందరూ కూడా తమ సొంత మైదానం అయిన ఉప్పల్‌లో మూడంకెల స్కోరు అందుకున్నారు. హ్యారీ బ్రూక్ మాత్రం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో తన తొలి ఐపీఎల్ సెంచరీ కొట్టి అందరికీ షాకిచ్చాడు. ఇప్పుడు ఈ సెంచరీ కారణంగానే బ్రూక్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. నిన్నటి వరకు అతన్ని తిట్టిపోసిన వాళ్లే.. ఇప్పుడు అతన్ని ఆకాశానికి ఎత్తేస్తున్నారు. అతనో సూపర్ బ్యాటర్ అని తెగ మెచ్చుకుంటున్నారు.

చైతన్యరథం

# టిడిపి బలోపేతానికి కృషి చేయండి

## పినపాక నియోజకవర్గ నాయకులకు టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం ఇన్చార్జ్ లాలా మాధవిలత, సీతమ్మ గార్ల ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు బిఆర్ఎస్ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్, చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ ప్రచారంతో పాటు పార్టీ బలోపేతం చేయడానికి రాష్ట్రంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి బీసీలు, అణగారిన వర్గాలకు ఎన్టీఆర్ పదవుల్లో పెద్ద పీట వేశారని, దీనిని చంద్రబాబు కొనసాగిస్తున్నారని అన్నారు. పార్టీకి పూర్వ వైభవం తేవడానికి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. పార్టీని అధికారంలోకి తేవడం కోసం కార్యకర్తలందరూ కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర నాయకులు మందూరి సాంబశివరావు, రవీంద్ర చారి, ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ వెంకన్న, పినపాక నియోజకవర్గ నాయకులు తాత మధు, స్వరూప, విజయలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి: యదాగౌడ్

తెలంగాణ తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ ఆధ్వర్యంలో.. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సుపిరిడెంట్ కార్యాలయం ముందు బైటాయించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ సుపిరిడెంట్ డాక్టర్ బాలరాజు గారికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమస్యలు, వసతులు పైన, మొన్న జరిగిన సంఘటనపై వివరణ కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నిజామాబాద్ జిల్లా నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి గత నెల 31వ తారీకున జరిగిన సంఘటన చాలా లేటుగా వెలుగులోకి రావడం శోచనీయం. కనీస సౌకర్యాలు అందుబాటులో లేక, పేషంట్ బంధువులు రెండు కాళ్లు పట్టుకొని ఇడ్చికెళ్లిన ఘటన తెలంగాణ ప్రజానీకానికి ఆలోచింపజేసింది. ఇంతటి దయనీయ పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం వైఫల్యం, వైద్యరంగంలో తెలంగాణ దేశంలో బేష్ అని చెప్పున్నా హరీష్ రావుకు ఈ సంఘటన కనబడటం లేదా అని వైద్య మంత్రిగ హరీష్ రావు పై



మండిపడ్డారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు మనసును కుదింప చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఇకనైనా ప్రభుత్వ వైద్యశాలలో కనీస సౌకర్యాలు, మరియు కావలసిన సిబ్బందిని, కావలసిన డాక్టర్లను అందుబాటులో ఉంచి ప్రజలకు ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించేలా చేయాలని టిడిపి తరఫున డిమాండ్ చేశారు .

# ఇంటింటికి తెలుగుదేశం




తెలుగుదేశం పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కో ఆర్డినెటర్ కళ్యాడపు అధ్వర్యంలో కరీంనగర్ నగరంలో 44.వ, 46.వ డివిజండ్లలో డివిజన్ నాయకులు ఎం.డి.జలిలొద్దిన్, సాన గౌతంరెడ్డి ఆధ్వర్యాన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. 16 ఏళ్ల గా తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియచేయడం జరిగినది, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేయడం జరిగినది.ఎన్.టి.రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి 9.నెలల్లో అధికారం లోకి రావడం తో రాజకీయ చరిత్రలో ఎన్టీఆర్ ఆరంభమైనదని అన్నారు,



కరీంనగర్ నగరంలోని 44, 46.వ డివిన్లలో డివిజన్ నాయకులు ఎం.డి.జలిలొద్దిన్, సాన గౌతంరెడ్డి ఆధ్వర్యంలో ఈబిరోజు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కళ్యాడపు ఆగయ్య నాయకులు చింతల నర్సయ్య రాజేందర్,ఇట్ట మల్లేశం,ఎం.ఏ.కరీం, మున్నా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం నగరంలోని 17 వ డివిజన్లో ..



మెదక్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏ.కే గంగాధర్ రావు ఆధ్వర్యంలో మెదక్ టౌన్ లో 29వ వార్డుల్లో ఇంటి ఇంటికి తెలుగుదేశం..



బోధన్ పట్టణంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో...